




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

గురువారం | 14 ఆగస్టు 2025 | పేజీలు 8





సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# జాతీయ ఉపాధి హామీ నిధులు సద్వినియోగపరచుకోవాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను సద్వినియోగ పరచుకుంటూ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమా లు చేపట్టాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలి పారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు సద్వినియోగం పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గతంలో ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులకు పెండింగ్ లో నున్న రూ 20 లక్షల నిధులను మంజూరు చేయించినట్లు అధికారులకు తెలిపారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో ఉపాధి హామీ పథకం ద్వారా మరిన్ని నిధులు సమీకరించి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాల న్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనుల వివరాలను ఎమ్మెల్యే ఆనందబాబు అడిగి తెలుసుకు న్నారు. పథకం ద్వారా మరింత మందికి ఉపాధి కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డ్వామా పిడి విజ య లక్ష్మి, భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు. అమ్రు తలూరు, చుండూరు మండలాల ఎంపీడీ వోలు, ఉపాధి హామీ పథకం ఏపీవోలు పాల్గొన్నారు.



## సిమెంట్ రోడ్డును ప్రారంభించిన శివప్రసాద్

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని నడింపల్లి గ్రామపంచాయతీ లో ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 10 లక్షల రూపాయల తో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు, అనగాని శివప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుభాని, ఈవో పి ఆర్ డి శ్రీనివాసన్, తహసీల్దార్ పద్మావతి, మార్కెట్ యార్డ్ ఉప చైర్ పర్సన్ గోగినేని వసుధ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, టిడిపి నాయకులు మల్లాది రామకృష్ణ, గోగినేని సుబ్బారావు, పులి కొండలు, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## మూడు చోట్ల మార్కెట్ యార్డు చెక్‌పోస్టు

కర్లపాలెం, మేజర్‌న్యూస్ : బాపట్ల నియోజకవర్గంలో 3 చోట్ల చెక్ పోస్ట్ ఏర్పాటు చేస్తున్నామని బాపట్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఏపూరి భూపతిరావు పేర్కొన్నారు. మండల కేంద్రం కర్లపాలెం కల్యాణ శ్రీనివాస రైస్ ఇండస్ట్రీస్ సమీపంలో జాతీయ రహదారి పక్కన మార్కెట్ చెక్ పోస్టు స్థలమును పరిశీలించారు. ఈ సందర్భంగా భూపతిరావు మాట్లాడుతూ కర్లపాలెం, బాపట్ల, వెదుళ్లపల్లి లో 3 చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీని ద్వారా ప్రభుత్వంకు ఆదాయం వస్తుందని రైతులకు కూడా మెరుగైన సేవలు అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుంచాల వెంకట నాగిరెడ్డి, చింతాయపాలెం గ్రామ సర్పంచ్ పీతా శ్రీనివాసరావు, నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో సమృద్ధిగా ఎరువులు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ప్రస్తుతం ఖరీఫ్ సందర్భంగా రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ సాగర్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రైతులకు అవసర మయ్యే మేర ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగింద న్నారు. ఇప్పటివరకు డీసీఎంఎస్ విక్రయ కేంద్రం, సొసైటీల ద్వారా 331.71 మెట్రిక్ టన్నుల యూరియా, 164.8 మెట్రిక్ టన్నుల డిఏపి రైతులకు అందించడం జరిగింద న్నారు. రైతులు తమ అవసరాల కనుగుణంగా ఎరువులను వాడుకోవాలని, ఎక్కువ మొత్తంలో తీసుకువెళ్లి నిల్వ ఉంచుకోరాదని ఏవో తెలిపారు. రైతులు ఎరువులను తీసుకునేందుకు తప్పనిసరిగా పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ ను తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైతులు ఎరువులు పొందేందుకు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీ తప్పనిసరి అవుతుందని, ఈ విషయాన్ని రైతులు గమనించు కోవాలని ఆయన తెలిపారు.



## నేడు విమాన శిఖర కలశ ప్రతిష్ట

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ లక్ష్మీనరసిం హస్వామి ఆలయ విమానశిఖర కలశ ప్రతిష్ట గురువారం ఉదయం జరుగు తుందని కార్యనిర్వహణాధికారి మద్దినేని శ్రీనివాసరావు తెలిపారు. కలశ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఉత్తర అద్దంకి దామావారిపాలెంకు చెందిన కోనేటి అనిల్ దంపతులు, కోనేటి శేఖర్ దంపతులు ఉభయదా తలు గా వ్యవహరిస్తున్నారు. బుధవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో దాతలు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. కంకణధారణతో విమాన శిఖర కలశ ప్రతిష్టా కార్యక్రమానికి రూపకల్పన చేశారు. అర్చకులు భాగవ తుల నరసింహాచార్యులు, కొండమాచార్యుల ద్వారా కార్యక్రమాలు నిర్వహిం చారు. కలశప్రతిష్టకు సంబంధించి అన్నిరకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పాలకమండలి చైర్మన్ గుంజి శ్రీనివాసరావు, సభ్యులు తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శులకు అత్యవసర సమావేశం



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డివిజనల్ అభివృద్ధి అధికారి, బాపట్ల డివిజన్, ప్రత్యేక అధికారి సి. హెచ్. విజయలక్ష్మి అధ్యక్షతన తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని పంచాయితీ కార్యదర్శులకు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తు తము కురుస్తున్న వర్షాలకు గ్రామాలలో చేపట్ట వలసిన పారిశుధ్య కార్యక్రమాలు, త్రాగునీటి సౌకర్యం, సీజనల్ అంటు వ్యాధులు ప్రభల కుండా చేపట్టవలసిన ముందస్తు చర్యల పై సూ చనలు చేశారు. తహసిల్దార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రానున్న రెండు రోజులలో భారి నుండి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉన్నం దున సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాలు గుర్తించి అక్కడ ప్రజలకు ఎప్పటికప్పుడు ముందస్తు వర్ష నమోదు సమాచారము అందించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.ఏలీషా బాబు మాట్లాడు తూ పంచాయితీ కార్యదర్శులు అందరూ పారిశుద్యం, త్రాగునీరు, అంటువ్యాదులు ప్రభలకుండా తీసుకోనవలసిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు. మెడికల్ ఆఫీసర్, చందోలు కుమారి చంద్రిక అంటు వ్యాదులు ప్రభల కుండా ప్రజలకు త్రాగునీరు కాచి చల్లార్చుకొని త్రాగేలా అవగాహనా కల్పించాలని కోరారు. జ్వరాలపై సర్వే నిర్వహించి ఎప్పటికప్పుడు చర్య లు తీసుకుంటున్నామని సిబ్బంది తెలిపారు.



## వర్షాలకు నీట మునిగిన వరి పైరు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షాలకు వరి పొలాలు నీట మునిగాయి. మంగళవారం వరకు బాగున్న వరిపొలాలు బుధవారం ఉదయం రైతులు పొలాలకు వెళ్లి చూసే సరికి నీట మునగడంతో విచారంలో మునిగిపోయారు. కర్లపాలెం మండలంలోని కర్లపాలెం, బుద్దాం, చింతాయపాలెం, కొత్తనందయపాలెం, పాతనందయపాలెం, పేరలి, నర్రవారి పాలెం, తదితర గ్రామాల వరి పైరులు మునిగాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ దుక్కులు, విత్తనాలు, ఎరువులు కలిపి ఎకరాకు 10 వేలు ఖర్చులు అయినాయ న్నారు. కర్లపాలెం, నడిమి కాలువ కింద సుమారు 4 వేలు ఎకరాలు సాగుచేస్తున్నామన్నారు. సాగునీరు సక్రమంగా వస్తున్న గణపవరం, పెదపులుగువారిపాలెం గ్రామాల గుండా వెళ్లే నడిమి కాల్వకు మరమ్మతులు చేయకపో వడంతో వర్షం కురిసినప్పుడల్లా మురుగు పారుదల లేక పంటలు మునిగి నష్టపోవాల్సి వస్తున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మురుగు పోయేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మురుగు కాల్వకు మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు

## డెంగ్యూ, సీజనల్ వ్యాధులపై అవగాహన: ఎంపిడివో



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: డెంగ్యూ సీజనల్ వ్యాధులు ప్రజ లపై ముమ్మరం కాకముందే మండ లంలోని అధికారులు అప్రమ త్తంగా ఉండాలని ఎంపీడీవో మహ బూబ్ సుభాని అన్నారు. బుధ వారం ఆయన కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, ఏ ఎన్ ఎం లు, సచివాలయం సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారు ప్రజలు లో డెంగ్యూ, ఇతర సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కల్పించడా నికి 12000 పంపలేట్లు, 150 గోడ పోస్టర్లు పంపించారు. ప్రతి నెల పెన్షన్స్ పంపిణీ చేసే అధికారులు ఈ పంపలేట్లను ప్రతి ఇంటికి పంపిణీ చేసి ప్రజలు కు అవగాహన కల్పించమని అధికారులను ఆదేశిం చారు. అదేవిధంగా పోస్టర్ల ను ముఖ్య మైన ప్రదేశాలు లో అంటించి, వ్యాపా రస్తులకు కూడా అవగాహన కల్పిం చాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్‌పై స్ప్రే చేయించ మని అధికారులకు సూచించారు. మండలం లోని ప్రజలు వాడేసిన కొబ్బరి బొండాలు నాలు గు ముక్కలుగా చేసి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో మెడికల్ ఆఫీసర్స్, పంచాయతీ కార్యద ర్శులు, ఏ ఎన్ ఎం లు, సచివాలయం సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అవార్డుకు ఎంపికైన 'యన్నం సురేష్'



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన దళిత ఉద్యమ కారుడు యన్నం సురేష్ ఈనెల 14వ తేదీన పలు అవార్డులను అం దుకోనున్నారు. హైదరాబాద్ కళా భారతిలో నీతి ఆయోగ్ గవర్నమె ంట్ ఆఫ్ ఇండియా వారిచే నిర్ధారించబడిన, మనం ఫౌండేషన్ వారు 79వ స్వాతంత్ర దినో త్సవాన్ని పురస్కరించుకు ని కల్చరల్ ప్రోగ్రామ్స్ జి అవార్డు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యన్నం సురేష్ వివిధ రంగాల లో చేసిన సేవలను గుర్తిం చి ఈ సంస్థ వారు ఆయనకు "భారత సేవా రత్న"నేషనల్ అవార్డు 2025, మరియు గౌరవ "డాక్టరేట్"అవార్డు 2025 అందించనున్నారు. యన్నం సురేష్ గత రెండు దశాబ్దాలుగా ఎస్ సి, ఎస్ టీ, బి సి, మై నార్టీల సమస్యలపై పోరాటాలు చేస్తూ మరియు వై. పి. రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహి ంచారు. గ్రామస్థాయి నుండి మహా సభ వరకు ఉన్న పలు పదవులను నిర్వహించి పలువురి మన్నన లను చూరగొన్నారు. వైపిరావు చారి టబుల్ ట్రస్ట్ పెసర్లంక గ్రామంలో స్థాపించి నేషనల్ పదవులను అలంకరించి అన్నిట పలు అవార్డుల ను పొందియున్నారు. అలాగే వృత్తి పరంగా మండల స్థాయి రిపోర్టర్ నుండి రాష్ట్ర ఇన్చార్జిగా సేవలందించి పత్రికల యాజమాన్యం, తోటి ఉద్యోగులు, ఉన్నతాధికా రుల మన్నన లను పొంది ఉన్నారు. యన్నం సురేష్ చేసినటు వంటి అనేక సేవా కార్యక్రమా లను గుర్తించి భారత సేవారత్న నేషనల్ అవార్డు 2025, గౌరవ డాక్టరేట్ 2025 అవార్డులకు ఎంపికయ్యారు. ఆయన మిత్ర బృందం, బం ధువులు, పలువురు ఆయనను అభినందించారు.



## మత్తు పదార్థాలకు నో చెప్పండి

### ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ జి.శకుంతల

చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి జీవితంలో ఉన్నత శిఖ రాల ను అధిరోహించాలని చుండూరు సెక్టార్ ఐసిడియస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ జి. శకుంతల అన్నారు. బుధవారం మండలంలో ని దుండిపాలెం హైస్కూల్లో మాదక ద్రవ్యాల నిర్మూలన పై విద్యార్థులకు సూపర్వైజర్ శకుంతల అవగాహన సదస్సు లను నిర్వహించారు. ఈ సమావేశంలో శకుంతల మాట్లాడు తూ యువత దేశానికి బలమని వారి ద్వారానే దేశం మరి యు సమాజం అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తార న్నారు. యువకులు నాషా ముక్త్ భారత్ అభియాన్ లో చేరడం ముఖ్యమన్నారు. నాషా ముక్త్ భారత్ అభియాన్ కింద యువకులు ఐక్యమై మన సమాజం, కుటుంబం, స్నేహి తులు మాత్రమే కాకుండా ప్రజలందరూ మాదకద్ర వ్యాలకు దూరంగా ఉండాలన్నారు. దేశాన్ని మాదక ద్రవ్యాల రహి తంగా మార్చడానికి ప్రజలందరూ కృషి చేయాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, నాగేంద్రమ్మ, హై మావతి, అనూ ష, వెంకటేశ్వరమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ శక్తులు

## రాష్ట్ర అధ్యక్షులు దాడాల సుబ్బారావు




కనిగిరి,మేజర్ న్యూస్ :భారతదేశం వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశించాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావుఅన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు రెండో రోజు బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ వ్యవసా రంగాన్ని పూర్తిగా హస్తగతం చేసుకునేందుకు కార్పొరేట్ వ్యక్తులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని, అందుకు మోడీ ప్రభుత్వం కూడా సహకరిస్తుంద న్నారు. అందువలన వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు తగ్గుతుందన్నారు. వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడి తగ్గిపోవడం వలన, రైతులకు గిట్టుబాటు ధర లేక, అప్పులు పెరిగి, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం 2.5లక్షల కోట్ల రూపాయలు కార్పొరేటర్ శక్తులకు బడా పెట్టుబడిదారులకు ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుంది.ఈభారాన్ని వసూలు చేసేందుకు ప్రజల మీద పనుల భారం మోపుతుందన్నారు. ప్రస్తుతం ధరలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు రోజుకి 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు .పనులేని రోజుల్లో ఉపాధి కూలీలకు నెలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి యువతకు 3000 చెల్లించాలని తెలిపారు. పనులు లేక అవస్థలు పడుతున్న వారికి, పనైనా చూపాలి, అన్నమైన పెట్టాలి. ఆకల చావులను అరికట్టాలని ఆయన కేంద్ర ప్రభుత్వాల ను డిమాండ్ చేశారు. సంఘం జిల్లా సీనియర్ నాయకులు జాల అంజయ్య మాట్లాడుతూ సంఘాన్ని జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసి దళితులు సమస్య లపై సంఘం తరఫున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.జిల్లాకార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ అనేక దళితపేటలో స్మశానాలు లేక మృతదేహాలను వాగులు వంకల్లో పూడ్చిపెట్టే పరిస్థితి ఉందన్నారు. భూస్వాముల కబంధస్తాల్లో ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు దక్కేలా పోరాటాలను ఉదృతం చేయాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం దళితపేటలో స్మశానాలను తలని ఏర్పాటు చేయాలన్నార. వ్యవసాయ కార్మికులకు రెండు ఎకరాలు భూమి ఇవ్వాలని ,కనీస వేతన చట్టం అమలు చేయాలని, మహిళలు బాలికలపై జరుగుతున్న వేధింపులు అత్యాచారాల నివారించి, భద్రత కల్పించాలని, మద్యం మహ మ్మారి నుండి ప్రజలను కాపాడాలని, దళిత గిరిజన మైనరీటలపై జరిగే దాడులను అరికట్టాలని, ఫ్లోరైడ్ నివారణ చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీని పట్టణాలకు విస్తరింప చేయాలని, అర్హులందరికీ మూడు సెంట్లు ఇళ్లస్థలాలు ఇవ్వాలని, పక్కా గృహాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణాన్ని6లక్షలు ఇవ్వాలని, పొగాకు పచ్చకు ముఠా కూలీలకు రక్షణ కల్పించాలని ఇలా 12రకాల తీర్మానాలను కమిటీ సభ్యులు కేజీ మస్తాన్ ప్రవేశపెట్టగా మహాసభ యొక్క ఆమోదించింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నెరసుల వెంకటే శ్వర్లు, ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు వెల్లంపల్లి ఆంజనేయులు ,గుమ్మా బాలనాగయ్య, మల్లెల సంపూర్ణ,ఉబ్బా వెంకటేశ్వర్లు, కంకణాలు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఉద్యమస్ఫూర్తిని పెంపొందించుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్:స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహనీయులు, స్వాతంత్ర సమరయోధులను కీర్తించుకునేందుకు ప్రభుత్వం అజాదీ కా అమృత్ ఉత్సవ కార్యక్రమాలను చేపట్టిందని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం కనిగిరి పురపాలకసంఘం ఆధ్వర్యంలో 200 అడుగుల జాతీయ జెండాతో మునిసిపల్ కార్యాలయం నుండి పామూరు రోడ్డు, వైఎస్ఆర్ రోడ్డు, కొట్ల బజారు, ఒంగోలు బస్టాండ్ వరకు హర్ ఘర్ తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రజలు దేశభక్తిని పెంపొందించడానికి 'హర్ ఘర్ తిరంగ' ప్రచారంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలన్నారు. మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశభక్తి, జాతీయ గర్వం మరియు ఐక్యత స్ఫూర్తిని బలోపేతం చేయడానికి హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఆగష్టు 15వతేదీన ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, ప్రజలందరూ తమ దేశభక్తిని చాటుకోవాలని పుర ప్రజలకు పిలుపు నిచ్చారు. ర్యాలీలో త్రివర్ణ పతాకాలను చేతబూని "వందేమాతరం", "భారత్ మాతా కీ జై" అంటూ నినాదాలు చేశారు.ఈ ర్యాలీలో మేనేజర్ ఐ.ప్రసాద్, ఎన్జీఓ అధ్యక్షుడు పిల్లి రమణారెడ్డి, ఆర్ఐ ప్రదీప్, కౌన్సిలర్ తమ్మనేని సుజాత, నాయకులు పులి శ్రీను, మునిసిపల్, పోలీస్, సచివాలయ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత బాలికను పరామర్శించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు



కారంచేడు మేజర్‌న్యూస్ (చీరాల): కారంచేడులో దాడి కి గురైన రజక మూగ బాలిక పొదిలి దేవికను బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు బుధవారం చీరాల ఏరియా ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు అండగా నిలబడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జువ్వా శివరాం, భగత్‌సింగ్, జూపూడి శ్రీనివాసరావు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన

టంగుటూరు మేజర్‌న్యూస్: మండలంలోని మర్లపాడు అంగన్వాడీ కేంద్రంలో సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహల పై అవగాహనా సమా వేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ ఎన్. బాలకాసమ్మ పాల్గొని మాట్లాడుతూ బాల్యవివాహల వల్ల చిన్నతనంలో గర్భం ధరించి రక్తహీనతకు గురికావడం వల్ల పుట్టే పిల్లలు అంగవైకల్యంతోను, తక్కువ బరువుతోను ఉండడం వలన చనిపోతారని తెలిపారు. బాల్యవివాహాలు చట్టరీత్యానేరం అని 2006 సెక్షన్ 10 ప్రకారం బాల్యవివాహం చేసినవారికీ, పాల్గొన్నవారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికలు, గ్రామస్థులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్ పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



కనిగిరి, మేజర్‌న్యూస్:యేరువారిపల్లి సిపిఐ శాఖ కార్యదర్శి వెలుగొండయ్య ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గ సిపిఐ నాయకులు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని బుధవారం యేరువారిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్ మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 25 వరకు ఒంగోలు వేదికగా జరుగునున్న సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ కార్మిక కర్షక వర్గాల అభ్యున్నతి కొరకు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. అలాంటి సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను మన జిల్లాలో ఒంగోలు వేదికగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణం అని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయి కార్యక్రమాన్ని విజయవంతంగా జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎనుబరి ప్రభాకర్, జడ బాలకోటయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఏఐటీయూసీ నాయకులు ఖాసింపీరా, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇఫ్రాజ్, తాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలి

తాళ్ళురు మేజర్‌న్యూస్: మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ చేయూత ఇవ్వాలని వక్తలు అన్నారు. వికే ఉన్నత పాఠశాలలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ఇన్చార్జి ప్రిన్సిపాల్ పై వేణుగోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్రాన్ని మాదక ద్రవ్య రహితంగా మార్చటానికి పూనుగోవాలని హెడ్ కానిస్టేబుల్ పి ఏడుకొండలు, కానిస్టేబుల్ బ్రహ్మ నాయుడు కోరారు. చిన నాటి నుండే లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలని, కుటుంబం ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు బాధ్యతలు తెలుసుకుని సమాజంలో మన వంతు పాత్ర నిర్వహించాలని కోరారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పై వేణుగోపాల్, లెక్చరర్లు గురవయ్య, రాజశేఖర్, లక్ష్మయ్య, సాయి లక్ష్మి, లలితా బోస్, పార్వతి బాయ్ , సిబ్బంది బ్రహ్మ రెడ్డి, శేష గిరి, వెంకటేశ్వరరెడ్డి, సుబ్బరామయ్య, శ్యామ్సన్, జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి జి.రమేష్



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకో వాలని మండల వ్యవసాయ అధి కారి జి.రమేష్ తెలిపారు. బుధ వారం మండలంలోని మడనూరు, సంకువానిగుంట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి. రమేష్ బాబు మాట్లాడుతూ రైతులు తాము సాగు చేసే ప్రతీ పంటను ఈ పంట లో నమోదు చేసుకోవాలని అందుకు గాను గ్రామ వ్యవసాయ సహాయకులను కలవాలని తెలిపారు. అలాగే రైతులందరికీ అన్నదాత సుఖీభవ నగదు జమ అయిందనీ, ఇంకా ఎవరికైనా జమ కాని రైతులు తమ ఆధార్ ద్వారా సరిచూసుకోవచ్చని, ఇతర పథకాల కోసం సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి అజయ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు నాగరాజు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కంచర్ల సుబ్బారావు కుమార్తెను ఆశీర్వదించిన పాత్రికేయులు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: సంతమాగులూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల సుబ్బారావు కుమార్తె వివాహం ఈనెల 14వ తేదీన జరగనుండగా బుధవారం ఏల్చూరులోని ఆయన స్వగృహంలో జరిగిన వేడుకకు మండలంలోని పాత్రికేయులు పాల్గొని చిరంజీవి మహేశ్వరిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బలపనూరి కృష్ణారెడ్డి అంగలకుదుటి కోటేశ్వరరావు సూర్య శేషు కాలేశా వలి మారుతి సుబ్బారావు, బాలు నాగూరు తదితరులు పాల్గొన్నారు.



**మునిసిపల్ కార్యాలయము, అద్దంకి**

షాపింగ్ కాంప్లెక్స్ రూము బహిరంగ వేలంపాట ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 838/2025/ఏ1 తేది : 13-08-2025

అద్దంకి పురపాలక సంఘం షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు నెం. 03(బిసి రిజర్వు) నకు తేది : 01-10-2025 నుండి 31-09-2028 వరకు మూడు సంవత్సరముల కాలమునకు అద్దె కిచ్చుటకు వేలం పాట తేది. 03-09-2025 ఉదయం 11-00 గంటలకు నిర్వహించుబడును. పాటలో పాల్గొన దలచిన వారు బి.సి. కుల ధృవీకరణ పత్రము (యం.ఆర్.ఓ. గారిచే జారి చేయబడిన) రూ. 1,00,000/-లు సాల్వెన్సీ సర్టిఫికేట్‌తోపాటు 25000/-లు ధరావత్తు సొమ్మును వేలంపాట సమయములో చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసి యున్నది. సదరు వేలంపాటను ఆమోదించుటకు గాని మరియు రద్దు చేయుటకు గానీ కమీషనర్ గారికి అధికారము కలదు. సదరు 03 నెంబరు షాపు బిసి రిజర్వు చేయబడినది. వారు మాత్రమే వేలంపాట పాడుటకు అర్హులు మిగిలిన వివరములు కార్యాలయము పని వేళలో సంప్రదించగలరు.

కమీషనర్
అద్దంకి మునిసిపాలిటి

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## ఐలవరం విద్యార్థులు జాతీయ జెండాతో ర్యాలీ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం ఐల వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధ వారం భారీ జాతీయ జెండాతో పురవీధులలో ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ఎన్ సి సి విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## పెద్దారవీడు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వి.సాంబశివయ్య





పెద్దారవీడు, మేజర్‌న్యూస్: పెద్దారవీడు ఎస్సై గా సాంబశివయ్య బాధ్యతలు చేపట్టారు. ఒంగోలు సిసిఎస్ నుండి వచ్చిన ఆయన గతంలో త్రిపురాంతకం, కొమరోలు మండలలో సమర్ధవంతంగా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సాంబశివరావును పోలీస్ సిబ్బంది అభినందించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పి. అనిల్ కుమార్ వి ఆర్ కి బదిలీ అయ్యారు.



## సేవాభావం అభినందనీయం

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: కుష్టు వ్యాధిగ్రస్తులకు స్వచ్ఛంద సంస్థల సహకారం అభినందనీయం బాపట్ల జిల్లా డిఎంహెచ్ఓ విజయమ్మ అన్నారు. బాపట్ల పట్టణ బేతనీ కాలనీలో 130 మంది కుష్టు వ్యాధిగ్రస్తులకు ఏపీ స్టేట్ లెప్ర సొసైటీ సహకారంతో దోమతెరలను బాపట్ల జిల్లా లెప్రసీ మరియు టీబీ, హెచ్ఐవి అధికారి గారైన మహమ్మద్ సాదిక్‌తో కలిసి పంపిణీ చేశారు. డిఎంహెచ్ఓ మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారంతో పాటు క్రమం తప్పకుండా మందులు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకో వాలని తెలిపి ఉన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవా కార్య క్రమాలు అందించడం అభినందనియమన్నారు. ఈ కార్యక్ర మంలో లెప్రా సొసైటీ ప్రతినిధి నాగరాజు డిపిఎంఓలు యువి సుబ్బరాజు, డి శ్రీనివాసరావు, సచివాలయం ఏఎన్ఎం శ్రీదేవి ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.



## వివాహ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: మండలం జమ్మనపల్లి గ్రామంలో ఉడుముల వెంకటరెడ్డి, లక్ష్మీదేవి ల కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరుఅయి నూతన వధూ వరులు అయిన నాగస్వాతి, రాఘవేంద్రరెడ్డి ల ను ఆశీర్వ దించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తును ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నాం: కలెక్టర్

**సూర్యప్రతినిధి బాపట్ల**






కృష్ణా నది వరద విపత్తును సమర్థంగా ఎదుర్కొనడానికి సంసిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. పర్యావరణ విపత్తుల నిర్వహణపై హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, సిసిఎల్ఏ కమిషనర్ జయలక్ష్మి బుధవారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. కృష్ణానదిలోకి వరద నీరు చేరుతుందని, ప్రకాశం బ్యారేజ్ నుంచి 3.09 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వస్తుందని, భారీ వర్షాలు హెచ్చరిక నేపథ్యంలో నది పరివాహక ప్రాంతాలు నీట మునిగే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాణ నష్టం జరగరాదని, పశు మరణాలు లేకుండా కలెక్టర్లు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రతి కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి హెచ్చరికలు చేయాలన్నారు. పునరావాస కేంద్రాలు గుర్తించి ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. బారి వర్షాల సమాచారంతో సముద్రంలోకి మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశామని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. జిల్లాలో పరిస్థితిపై రాష్ట్ర హోం శాఖ మంత్రికి వివరించారు. అనంతరం జిల్లా అధికారులతో స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. సముద్రంలోకి మత్స్యకారులను వేటకు వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించామున్నారు. మంగళవారం నాటికి బాపట్ల జిల్లాలో 80 మిల్లీమీటర్ల వర్షపాతం (అనగా 8 సెంటీమీటర్లు) నమోదయిందని, వర్షాలతో 50 వేల ఎకరాలు నీట మునిగాయన్నారు. బుధవారం రాత్రికి నాలుగు లక్షల క్యూసెక్కుల వరదనీరు కృష్ణానది నుంచి సముద్రంలోకి చేరుతుందన్నారు. ఆ మూడు గ్రామాలలో 6వేల మంది జనాభా ఉండగా, అందులో 750 మంది వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఉన్నారని తెలిపారు. వారిని తరలించడానికి వాహనాలు, బోట్లు సిద్ధం చేశామన్నారు. కృష్ణానది లంక గ్రామాల ప్రజలను యుద్ధ ప్రాతిపదికన బయటకు తరలించేందుకు ప్రణాళికతో సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. 21వ తేదీ నాటికి 7 లక్షల క్యూసెక్కులకు మించి వరద నీరు వస్తుందని రివర్ కన్సర్వేటర్ నుంచి అంచనాలు వేసినట్లు తెలిపారు. ఆ ప్రకారమే వరద వస్తే 13 నివాస ప్రాంతాలు, 30 వేల జనాభా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కనీసం 11 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించాల్సి ఉంటుందన్నారు. రేపల్లె ప్రాంతంలో వాహనాలు, బోట్లు సిద్ధంగా ఉంచా మన్నారు. సహాయక చర్యలకు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు సిద్ధంగా ఉంచామన్నారు. పునరా వాస కేంద్రాల్లో ఆహారం, వైద్య సదుపాయాలు, తదిత రమైనవి ఏర్పాట్లు చేయడానికి ప్రణాళిక రూపొందించా మన్నారు. ఏర్పాట్ల కొరకు ముందస్తుగా కొంత నిధులు అవసరమని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించిన కఠిన చర్యలు

**సూర్య ప్రతినిధి బాపట్ల**



మాదక ద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించిన, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ సూచనలతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో జిల్లా పోలీస్ అధికారులు బుధవారం అవగాహన కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించి, వారిచే మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులను, యువతను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైన సమస్యగా మారిందన్నారు. వాటికి ఆకర్షితులవుతున్న వారిలో ఎక్కువ శాతం మంది యువత, విద్యార్థులే ఉన్నారన్నారు. ఒక్కసారి మాదకద్రవ్యాలు సేవిస్తే ఏమికాదులే అనే ఆలోచన దోరణిలో ఉండి, వాటిని ఆస్వాదించేందుకు మొదలయ్యే మాదకద్రవ్యాల వినియో గం వాటికి బానిసలుగా మారే స్థితికి చేర్చుతుందన్నారు. ఒక్కసారి వాటికి బానిసలుగా మారినవారు వాటిని పొందేందుకు దొంగతనాలు, ఇతర నేరాలకు పాల్పడి వారి ఉజ్వల భవిషత్తును నాశనం చేసుకుంటు న్నారన్నారు. మాదకద్రవ్యాల వాడకం వలన మెదడుపై, మానసిక ఆరోగ్యం, అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మాదకద్రవ్యాల విక్రయం, అక్రమరవాణా, విని యోగం చట్టప్రకారం నేరమన్నారు. ఈ చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఎవరైన మాదకద్ర వ్యాలకు బానిసలై ఉంటే, వారిని ఆ ఉబిలోనుండి బయటకు తీసుకు వచ్చేందుకు పోలీస్ శాఖ సహాయం చేస్తుందని తెలిపారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను విక్రయి స్తున్నా, వినియోగిస్తున్నా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు కాల్ చేసి తెలియజేయాలన్నారు. సమాచారాన్ని ఇచ్చిన వారి వివరాలు పూర్తి గోప్యంగా ఉంచుతామన్నారు.

# బాపట్లలో తిరంగా బైక్ ర్యాలీ





**సూర్య ప్రతినిధి బాపట్ల**

భారతదేశం 2070నాటికి సూపర్ పవర్ దేశంగా తయారవుతుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బుధవారం బాపట్ల కలెక్టరేట్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ అమెరికా, చైనా అగ్ర దేశాల తర్వాత ఆర్థిక ప్రగతిలో భారతదేశం మూడో స్థానంలో నిలుస్తుందన్నారు. భారతదేశం 2047 నాటికి అభివృద్ధి సాధించే దిశగా ప్రధానమంత్రి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. జిల్లాలో 15 లక్షల మంది జనాభా ఉన్నారని జాతి సమైక్యతకు చిహ్నంగా ప్రతి ఒక్కరు ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేయాలని ఆయన చెప్పారు. ఈనెల 15వ తేదీన జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరుకానున్నారని చెప్పారు. ఈనెల 15వ తేదీన పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగే 79వ స్వాతంత్ర్య దినోత్సవానికి ప్రజలందరూ హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు స్వాత ంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఆగస్టు 15న 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా పండుగను ప్రతి ఒక్కరు జరుపు కోవాలని పిలుపునిచ్చారు. భారత దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రతి ఒక్కరు హాజరు కావాలని ఆయ న అన్నారు. ఈ ర్యాలీలో జిల్లా ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, డి.ఆర్ డి .ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, ఎక్సైజ్ శాఖ ఈ.ఎస్ వెంకటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.



## భారీగా పెరిగిన ప్రసన్నాంజనేయస్వామి హుండీ ఆదాయం

అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ ప్రసన్నాం జనేయస్వామి ఆలయ హుండీ ఆదాయం బుధవారం లెక్కించారు. 90 రోజులకు గా 40,79,791 రూపా యల ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమానికి అడిగొప్పుల నిదానంపాటి అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె. ఆదిశేషునాయుడు పర్యవేక్షణాధికారిగా వ్యహరించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన లెక్కింపు రాత్రి ఏడు గంటల వరకు కొనసాగింది. గతంలో మే నెల 14వ తేదీన 60 రోజులకు హుండీ లెక్కించగా రూ.14,28,554ల ఆదాయం వచ్చింది. ఈసారి 90రో జులకు గాను హుండీ ఆదాయం లెక్కించగా రూ.40,79,791 లు సమకూరింది. వర్షం కారణంగా హుండీల్లోని నగదు మెత్తగా ఉంటడంతో లెక్కింపు ఆలస్యమైనట్లు సహాయ కమిషనర్ ఎం తిమ్మానాయుడు వెల్లడించారు.






ఒంగోలు నగరంలోని టిటిడి నందు ప్రకాశం జిల్లా ఆడిటర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో, 14వ డివిజన్ ఉపాస్ హాస్పిటల్ పక్కన ఎన్ఆర్‌పిఎస్ స్కూల్‌లో ఫుట్‌బాల్, క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ - ఒంగోలు, మేజర్‌న్యూస్.









## ఎమ్మెల్యే ముత్తుములను సన్మానించిన కంభం సొసైటీ బ్యాంకు నూతన కమిటీ సభ్యులు

కంభం, మేజర్‌న్యూస్: గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ని కంభం సొసైటీ బ్యాంకు నూతన కమిటీ సభ్యులు బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. కంభం సొసైటీ బ్యాంకు చైర్మన్‌గా కేతం శ్రీను, మెంబర్లుగా కర్ణం బాలకోటయ్య, సందు వరలక్ష్మి గార్లు నియమించబడ్డారు. తమ పై నమ్మకంతో తమను గుర్తించి బాధ్యతలను అప్పచెప్పిన ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కంభం సొసైటీబ్యాంకు చైర్మన్‌కు, మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంభం మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీను, మండల నాయకులు పాల్గొన్నారు..

# సీ మౌత్‌పై వీడిన చిక్కుముడి

### రెండువర్గాలపై కుదిరిన సయోధ్య

### కలెక్టర్, ఎస్పీ, చీరాల, బాపట్ల ఎమ్మెల్యేల ఉమ్మడి సమావేశంలో ముగిసిన చర్చలు

**సూర్యప్రతినిధి, బాపట్ల**

ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ మలుపుకు అనుమతిస్తూ, రెండు వర్గాల ఆమోదంతో పనులు చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మత్స్యశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. బుధవారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ మలుపు పరిష్కార దిశగా లైన్ డిపార్ట్మెంటుతో మరియు రైతు, మత్స్యశాఖ సంఘ సభ్యులతో జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, చీరాల శాసనసభ్యులు ఎం ఎం మాలకొండయ్య, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డ్యూటీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ జె.వెంకటమురళి మాట్లాడుతూ రొంపేరు కాలువ నుండి వరద నీటిని సముద్రంలోని పంపేందుకు కుడి ఎడమ కాలువలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.




ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు ఎం ఎం మాలకొండయ్య మాట్లాడుతూ ప్రజల మధ్య వైవిధ్యాలు, సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత అందరపై ఉందని ఆయన అన్నారు. ఏ ఒక వర్గానికి మంచి, మేలు చేయాలనే ఉద్దేశం లేదని ఆయన అన్నారు. ఎవరి సమస్యలను వారు వివరించారని, ఇరువర్గాలు ఒక నిర్ణయానికి రావాలని, ఎవరికి నష్టం కలకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ అనేది ఆనాడు రైతుల కోసం నిర్మించబడిందని ఆయన అన్నారు. మత్స్యకారులు ఆ ప్రాంతంలో నివసిస్తూ ఉండటం వలన అందులో జీవనోపాధి కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. చట్టాలు,నిబంధనల కంటే కూడా ఈ విషయంలో రెండు వర్గాల మధ్య ఇబ్బంది కలగకుండా, ఇరుపక్షాలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, మత్స్యశాఖ డిడి గాలి దేవుడు, డ్రైనేజీ ఎస్సీ మురళీకృష్ణ, సర్వే శాఖ ఏడి కనకరాజు, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాఘవరెడ్డి, బాపట్ల ఆర్డీఓ పి గ్లోరియా, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, బాపట్ల ఎమ్మార్వో సలీమా, చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ, మత్స్య శాఖ కమిటీ సభ్యులు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి ధన్యవాదాలు తెలిపిన దేవకి



కనిగిరి,మేజర్‌న్యూస్:కనిగిరి పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు అద్దంకి రంగబాబును కనిగిరి వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి రాష్ట్ర జనసేన నాయకులు, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు బుధవారం ధన్యవాదాలు తెలిపారు. తన కార్యాలయంలో అద్దంకి రంగబాబును దేవకి వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు కూటమి ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆర్యవైశ్యులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సెక్రెటరీ కొలపర్తి వెంకటస్వామి,ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు అయితా సుబ్బయ్య పాల్గొన్నారు.

# సమన్వయంతో పని చేయాలి

### కమర్షియల్ ట్యాక్స్, శాఖాధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సూచించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కమర్షియల్ ట్యాక్స్ శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు. పన్ను పరిధిని విస్తరించడం. రూ.40లక్షల టర్నోవర్, రూ.20లక్షల టర్నోవర్ దాటిన వ్యాపార సంస్థలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. అటువంటి వ్యాపార సంస్థల సమాచారం కమర్షియల్ ట్యాక్స్‌శాఖకు అందించాల్సిందిగా సూచించారు. పాత బకాయిల వసూలు చేయాలి. మునిసిపల్ కమిషనర్లు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ జిల్లా రిజిస్ట్రార్, రెవెన్యూ అధికారులు, పన్ను బకాయిదారుల ఆస్తుల వివరాలను కమర్షియల్ ట్యాక్స్ శాఖకు అందించాలని సూచించారు. ఇంజనీరింగ్ అధికారులకు ఈవిషయంపై అవగాహన కల్పించాలని కోరారు. రూ. 10 లక్షల వార్షిక టర్నోవర్ దాటిన వ్యాపార సంస్థలు, డాక్టర్లు, ఆర్కిటెక్టులు వంటి ప్రొఫెషనల్స్ ప్రొఫెషన్ ట్యాక్స్ చెల్లించాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో వై. కిరణ్ కుమార్, జాయింట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్స్, ఎం. సత్య ప్రకాష్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్స్, ఒంగోలు-1 ఒంగోలు-11 సర్కిళ్ల అసిస్టెంట్ కమిషనర్లు, డిడి మైన్స్ రాజశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వరరావు, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, డిటిసి సుశీల, సిపిడిసిఎల్, ఇరిగేషన్ శాఖల ఎస్ఈలు వెంకటేశ్వర రావు, వరలక్ష్మి, జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి పద్మశ్రీ, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాస్‌రావు తదితరులు హాజరయ్యారు.

# అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ ర్యాలీలో ఎమ్మెల్యే బిఎన్







చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని పల్లమల్లి గ్రామంలో అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ ర్యాలీ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి. ఎన్.విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మన్నం ప్రసాద్, మండలపార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, మద్దినేని హరిబాబు, తెళ్ళ మనోజ్ కుమార్, మాజీ అధ్యక్షులు మండవ జయంత్‌బాబు, గొల్లపూడి సుబ్బారావు, నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కూనంనేని లోకేష్, వేల్పుల శ్రీనివాసరావు, సెక్రటరీ ఇస్తార్ల ఏడుకొండలు, యడ్లపల్లి రాంబ్రహ్మం, సొసైటీ చైర్మన్ పారా చంద్రశేఖర్, గ్రామపార్టీ అధ్యక్షులు కరిచేటి వెంకటేశ్వర్లు, నీటి సంఘం ప్రెసిడెంట్ అన్నంనేని రాఘవయ్య, బొమ్మల అంకయ్య, మెడిబోయిన శ్రీనివాసరావు, పార్లమెంట్ రైతు సెక్రటరీ ఎనికపాటి లక్ష్మి నరసయ్య, పార్లమెంట్ ఎస్సి సెల్ సెక్రటరీ రంపతోటి అంకారావు, ఏఎంసి డైరెక్టర్ వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, యానం వెంకటేశ్వర్లు, కూరాకుల కరుణాకర్ రెడ్డి,వనిపెంట శ్రీనివాసరెడ్డి, చలువది శ్రీనివాసరావు, పండు, పొందురి హరిబాబు, పులగల సుబ్బయ్య, క్రిష్టపాటి బ్రహ్మారెడ్డి, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు,రైతు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులోని నిందితుడి అరెస్టు



మార్కాపురం, మేజర్ న్యూస్: ఈనెల 11వ తేదీన స్థానిక కోర్టులో వాయిదా నిమిత్తం బండి బాపిరెడ్డి తండ్రి నాగిరెడ్డి, వయస్సు 35 సంవత్స రాలు, రెడ్డికులం, N/o ఈదర గ్రామం, ముండ్ల మూరు మండలం R/o జౌకుపల్లి గ్రామం, బి. మటం మండలం, వైస్సార్ కడప జిల్లా మార్కాపురం బస్టాండ్ కు చేరుకోగా అదే గ్రామానికి చెందిన క్రిష్ణపాటి వెంగళరెడ్డి తండ్రి కోటి రెడ్డి, వయస్సు 59 సంవత్సరాలు, రెడ్డి కులం, ఈదర గ్రామం, ముండ్లమూరు మండలం, ప్రకాశం జిల్లా చెందిన ముద్దాయి బాపిరెడ్డిపై కారం చల్లి కత్తితో పొడవుగా తప్పించుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఫిర్యాదు మేరకు పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గతంలో ఫిర్యాది మరియు ముద్దాయిది ఒకే గ్రామం అయినట్లు, గతంలో ఫిర్యాది, అతని కుటుంబ సభ్యులు మరియు బంధు వులు అందరు కలసి 1997 వ సంవత్సరంలో వారి గ్రామంలోని క్రిస్టిపాటి హనుమరెడ్డి అనునతని తో గొడవ పడి అతని ఇంటి పైన బాంబులు విసరగా, సదరు హనుమారెడ్డి వారిపై కేసు పెట్టగా, అందులో ముద్దాయి ప్రత్యక్ష సాక్షిగా ఉండి, కోర్ట్ లో వారికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినట్లు, అది మనసులో పెట్టుకొని వారి మధ్య పలుమార్లు దాని విషయంలో గొడవలు జరిగినట్లు, కొంత కాలం తర్వాత ముద్దాయి మరియు అతని కుమారుడు కొండా రెడ్డి లు కలసి ఫిర్యాది తండ్రి నాగి రెడ్డి పై దాడి చేయగా, ఆ కేసులో ముద్దాయి మరియు ముద్దాయి కుమారుడు ఇద్దరూ రిమాండ్ కు వెళ్లి, బెయిల్ పై ఇంటికి వచ్చి, తర్వాత వాయిదా నిమిత్తం తేది 30.04.2018 న దర్శి కోర్ట్ కు వెళ్లి వస్తుండగా, ఫిర్యాది మరియు అతని కుటుంభ సభ్యులు ముద్దాయి యొక్క కొడుకు మరియు ముద్దాయిపై కత్తులతో దాడి చేసి, ముద్దాయి కొడుకు ను చంపివేసినట్లు, దానిపై ముద్దాయి ముండ్లమూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాది మరియు అతని కుటుంబసభ్యులపై క్రైమ్ నెంబర్ 32/2018 కేసు పెట్టినట్లు, ఆ కేసులో ముద్దాయి మరియు అతని కుటుంబ సభ్యులకు వ్యతిరేకంగా ముద్దాయి మరియు ఇంకా కొంతమంది ప్రత్యక్ష సాక్షులు సాక్ష్యం చెప్పినట్లు, అంతట ఫిర్యాది సదరు కేసులో వారికి శిక్ష పడుతుందని భావించి సాక్షులను సాక్ష్యం చెప్పకుండా బెదిరిస్తూ, వారి గ్రామంలో ఉండకుండా ఎక్కడో ఉంటూ మార్కాపురం లోని కోర్ట్ కు హాజరు అగుతున్నట్లు, ముద్దాయి ఫిర్యాది మరియు అతని కుటుంభ సభ్యులకు శిక్ష పడలేదు అని మరియు తన కొడుకు ను చంపేసారు అని బాధపడుతూ, ఫిర్యాది మరియు అతని కుటుంభ సభ్యులపై కక్ష్య పెంచుకుని, తేది. 11.08.2025 న ఫిర్యాది మార్కాపురం లోని కోర్ట్ కు హాజరు అవుతున్నాడు. అని తెలుసుకుని ముందస్తుగానే తనతో పాటు కత్తి మరియు కారం ను తీసుకుని వచ్చి, మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు లో ఫిర్యాది కోసం వేచి చూస్తూ, ఫిర్యాది మైదుకూరు వెళ్ళే బస్సు రాగా, అందులోకి ఎక్కి కూర్చోనగా, ముద్దాయి వెంటనే ముఖానికి కర్చీఫ్ కట్టుకొని బస్సు లోనికి ఎక్కి, ఫిర్యాది మొహంపై కారం చల్లి, ఫిర్యాధిని తన వద్ద ఉన్న కత్తితో పొడవ బోగా, ఫిర్యాది ముద్దాయి వద్ద నుండి తప్పించుకొని అక్కడి నుండి పారిపోగా, ముద్దాయి ఫిర్యాధిని కొంత దూరం వెంబడించిన నూ ఫిర్యాది దొరకగపోగా, ముద్దాయి తన వద్ద ఉన్న కత్తిని అక్కడ పడవేసి అక్కడ నుండి పారిపోయినట్లు ఫిర్యాది ఇచ్చిన రిపోర్ట్ మేరకు మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు క్రైమ్ నెంబర్ 171/2025 కేసు నమోదు చేశారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మార్కాపురం డి.ఎస్.పి. యు.నాగరాజు పర్యవేక్షణలో, మార్కా పురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు మరియు మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం. సైదు బాబు నేతృత్వంలో త్వరితగతిన దర్యాప్తు చేసి, పైకేసులోని ముద్దాయిని అదుపులోనికి తీసుకోవడం అయినది. మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం.సైదు బాబు తన సిబ్బందితో కలిసి సమా చారం సేకరించి, 12.08.2025 న మార్కాపురం పట్టణంలోని కార్ స్టాండ్ వద్ద ముద్దాయిని అదుపులోనికి తీసుకొని విచారించగా, ముద్దాయి తాను చేసిన నేరాన్ని ఒప్పుకోనగా, సదరు ముద్దాయిని 13.45 నిముషాలకు అరెస్ట్ చేయటం జరిగిందని, ముద్దాయిని కోర్టు వద్ద కు రిమాండ్ నిమిత్తం పంపవలసి ఉన్నదని పాత్రికేయుల సమా వేశంలో డిఎస్పి వెల్లడించారు. ఈ కేసులోని ముద్ద యిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లాఎస్పీ అభినందించారు.

# ప్రజాందోళనలు అణచాలని చూస్తే ప్రజాగ్రహం తప్పదు: రైతు నేతల ధర్నా




ఒంగోలు, మేజర్న్యూస్: ప్రజాందో ళనలను అధికారబలంతో అణచివే యాలని చూస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని పలువురు నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శాంతియుతంగా రైతాంగ సమస్యపై చేపట్టిన ప్రదర్శనను 30 యాక్ట్ పేరున పోలీస్ అధికారులు అడ్డుకోవడం పట్ల నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బుధవారం నాడు సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో తలపెట్టిన క్విట్ కార్పొరేషన్ క్విట్ అగ్రికల్చర్ ప్రదర్శనను ముందస్తు అనుమతి లేదన్న సాకుతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ చర్యలపట్ల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు అనుమతి ఉందా అని పలువురు ప్రశ్నించారు. జాతీయ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు సంఘ జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు నేత్రుత్వంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, ఏపి రైతు సంఘం, అఖిలభారత రైతుకూలి సంఘం, కిసాన్ కాంగ్రెస్, సిపిఎమ్, కాంగ్రెస్ పార్టీ, పలు ప్రజాసంఘాల నేతలు ట్రాక్టర్లు, మోటార్ బైకులు, జెండాలతో ప్రదర్శన చేపట్టడానికి ఉదయం పది గంటలకు మినీ స్టేడియం కు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న సీఐలు వై నాగరాజు, ఎం వెంకటకృష్ణ, ఎం శ్రీనివాసరావులు పోలీస్ సిబ్బందితో మినీ స్టేడియం వద్దకు చేరుకుని ప్రదర్శన అడ్డుకున్నారు. జిల్లాలో 30 యాక్ట్ అమలుఉన్నందున ముందస్తు అనుమతి పొందాలని ప్రకటించారు. సమయభావం వల్ల అనుమతి పొందలేక పోయామని రైతు సమస్యలపై శాంతి యుతంగా చేపట్టే ర్యాలీకి అనుమతించాలని కన్వీనర్ రంగారావు విజ్ఞప్తి చేశారు. ప్రదర్శనకు అనుమతించేది లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రాక్టర్లు ఇతర వాహనాలు చీజ్ చేస్తామని, నిరసన కారులను అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు. దింతో ర్యాలీ ప్రదర్శనను ధర్నా కార్యక్రమంగా చేపట్టారు. ఈ సందర్భంగా చుండూరు రంగారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2018లో ఇచ్చిన వ్యవసాయ హామీల అమలుకు చేపట్టిన ప్రదర్శనను పోలీసులు అడ్డుకోవడం దుశ్చర్య పేర్కొన్నారు. తన అక్రమ అరెస్టు ఖండించిన ప్రజా స్వామ్య వాదులపై నిరంకుశంగా వ్యవహరించటం పట్ల చంద్రబాబు సిగ్గుపడాలని హితవుపలికారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు లక్షల ఎకరాలు సాగు భూములను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టి, అదే భూములు తనఖా పెట్టి లక్షల కోట్లు ఎగవేతకు పాల్పడిన కార్పొరేట్లకు రూ 16 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిన కేంద్రం రైతుల రుణాలను మాఫీ చేయలేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ జిల్లా అధ్యక్షులు హనుమారెడ్డి, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, రైతు కూలి సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. లలిత కుమారి, ఎమ్మెస్ సాయి, కిసాన్ కాంగ్రెస్ నాయకులు కొండ్రగుంట సుబ్బారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జూరు జయంతి బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్కే సైదా కార్యకలాపాలకు 30వ యాక్ట్ వర్తించదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు సుబ్బారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇరిగినేని వెంకట నరసయ్య, రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీనివాసరావు, టి శ్రీకాంత్, కనపర్తి సుబ్బారావు, సిఐటియు నాయకులు రమేష్, వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మిగిలిపోయిన పొగాకును కూడా కొనుగోలు చేయాలి: జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్న్యూస్: రైతుల వద్ద మిగిలి పోయిన పొగాకు కూడా కొనుగోళ్లు చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ ఆదేశించారు. బుధవారం జిల్లా స్థాయి పొగాకు కొనుగోలు కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేసి పలు విషయాలు సూచించారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన 930 మెట్రిక్ టన్నుల పొగాకును పరిశీలన చేసిన వెంటనే ఆమోదించాలని సూచించారు. మిగిలిపోయిన రైతులకు పొగాకు కొనుగోలుకు షెడ్యూల్స్ వచ్చే విధంగా చూడలని తెలిపారు. జిల్లాకు పొగాకు కొనుగోలుకు అదనపు కేటాయింపులు కావాలనిపై అధికారులకు నివేదికలు పంపించుటకు డిఎల్పిసి ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో వ్యవసాయ వాఖ డిసివో, ఏడిఎం, ఏసి, బేలర్ డిపార్ట్మెంట్, ఎస్డబ్ల్యుసి, సిడబ్ల్యుసి, గోడౌన్, ప్యాక్స్ మేనేజర్స్, ప్రొటెక్ట్ మేనేజర్ టుబాకో, మార్క్ఫెడ్ అధికారులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్న్యూస్: ఈనెల 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఒంగోలు నగరంలో నిర్వహిస్తున్న సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపు నిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ సిపిఐ 100 వసంతాలను పురస్కరించుకొని ఒంగోలు నగరంలో నిర్వహిస్తున్న సిపిఐ రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యదర్శి కే నారాయణ, తెలంగాణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఏపీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సహాయ కార్యదర్శి వెంకటరావు, ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యుగంధర్, రాజేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు, నాగభూషణం, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి

### నగరంలో బిజేపి శ్రేణులు 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ



ఒంగోలు, మేజర్న్యూస్ : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఒంగోలులో ర్యాలీ జరిగింది. లాయర్పేటలోని శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీని ప్రారంభించి, మంగమూరు రోడ్డు మీదుగా మంగమూరు జంక్షన్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సెగ్గేం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణాలను అర్పించి మనకు స్వాతంత్రం తీసుకు వచ్చినటువంటి నాయకులందరినీ మనం స్మరించుకోవాలన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు దేశం పట్ల గౌరవం ప్రేమ, అభిమానం, బాధ్యత, కలిగి ఉండాలని, స్వాతంత్ర సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పీవీ శివారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్మి నర్సింగరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాకినేని అమరశింహం, ఈ తిరంగా యాత్ర ఇన్చార్జి పి. దామోదర్ బొద్దులూరి ఆంజనేయులు, పి. లక్ష్మణ్, జె రమాదేవి, దండు శ్రీనివాసరావు, పి. తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భవనాల శాఖ కార్యాలయంలో 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం'



ఒంగోలు, మేజర్న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు ఒంగోలులోని భవనాల శాఖ కార్యాలయంలో గురువారం నాడు 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' చేపట్టారు. జిల్లా కార్యదర్శి గోపికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, కోశాధికారి రంగారెడ్డి ఒంగోలు టౌన్ అధ్యక్షులు మోటా శ్రీనివాసరావు, యేసు రత్నం మహిళా విభాగం అధ్యక్షురాలు రజిత మానస, రోడ్డు భవనాల శాఖ ఉద్యోగులు చిరంజీవి, భాష, శ్రీనివాసరావు, వరప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ తుషార్

సూర్య ప్రతినిధి బాపట్ల



బ్రిడ్జిలు, కల్వర్టులపై వరద నీరు ప్రవహిస్తుంటే వాటిని దాటి వెళ్లే ప్రయత్నం చేయవద్దని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రజలను హెచ్చరించారు. పశ్చిమ మధ్య వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం వుంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని, జిల్లా ప్రజలను బుధవారం ఎస్పీ అప్రమత్తం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పశ్చిమ మధ్య వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించిందని తెలిపారు. ఎగువ నుండి వస్తున్న వరద నీటి ఉధృతి కారణంగా ప్రకాశం బ్యారేజ్ నుండి దిగువకు భారీగా వరద నీటిని విడుదల చేయడం జరుగుతోందని, అందువల్ల కృష్ణా నది పరివాహక లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అల్పపీడన ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కాలువలు, వాగులు, నదులు ప్రమాద స్థాయిలో ప్రవహించే అవకాశం ఉందని చెప్పారు. చప్టాలు, కల్వర్టులపై వరద నీరు ప్రవహిస్తుంటే వాటిని దాటి వెళ్లే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని, వీలైనంతవరకు దూరప్రాంత ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలలో నివసించే వారు, వరద ముంపునకు గురయ్యే అవకాశమున్న ప్రదేశాలలోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని చెప్పారు. తక్షణం పోలీస్ సహాయం అవసరమైతే డయల్ 100/112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి అని సూచించారు. జిల్లాలో ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్న కాలువలు, వాగులు, నదుల పరిసర ప్రాంతాలలో, కల్వర్టులపై వరద నీరు ప్రవహిస్తున్న ప్రదేశాలలో, లోతట్టు ప్రాంతాలలోని పరిస్థితుల గురించిన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.



## బెల్లంకొండ వారి వివాహంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణం, విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో పట్టణానికి చెందిన బెల్లంకొండ రాధాకృష్ణ మూర్తి కుమారుడు చి. వెంకటరంగయ్య మరియు చి.ల.సౌ కీర్తిక లకు జరిగిన వివాహా కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## శక్తి యాప్‌తో తక్షణమే పోలీసు సాయం

నగరం, మేజర్‌న్యూస్ : విద్యార్థులు తమ మొబైల్ ఫోన్లలో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసికొని అత్యవసర పరిస్థితుల్లో దీని ద్వారా తక్షణమే పోలీసు సాయం పొందవచ్చని ఎస్ఐ బి. భార్గవ్ అన్నారు. బుధవారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని పెద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శక్తి టీం గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టాలు, యాంటీ డ్రగ్‌పై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్ళను ప్రస్తావిస్తూ, లైంగిక వేధింపులు, బెదిరింపులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులకు శక్తి యాప్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ షేక్ నజరీన్, గ్రామ సర్పంచ్ కోట హరేరాం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో దామచర్ల సత్య

కొండేపి, మేజర్‌న్యూస్: మండలం లోని కట్టుబడివారి పాలెం గ్రామానికి చెందిన గోరంట్ల రాఘవులు సుబ్బరత్తమ్మల కుమారుడు అభిరామ్ మౌలికల వివాహ వేడుకలో బుధవారం నాడు మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొని వధువరులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఆటో బోల్తా పడి మహిళ మృతి, నలుగురికి గాయాలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట చెరువు సమీపంలోగల ఒంగోలు- కర్నూలు రహదారిలో నున్న పెట్రోల్ బంక్ ప్రాంతంలో బుధవారం నాడు ఒక ఆటో బోల్తా పడి ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందినది. ఆటోలో ప్రయాణిస్తున్న మరొక నలుగురు వ్యక్తులకు గాయాలయ్యాయి . ఒంగోలు మంగమూరు రోడ్డుకు చెందిన పెండ్రా కోటమ్మ( 65) ఈ ప్రమాదంలో మృతి చెందినది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ సిహెచ్. శ్రీనివాస్ రావు కూడా గాయాలకు లోనయ్యాడు. ఒంగోలు తాలూకా పోలీసులు ప్రమాదంలో మృతి చెందిన కోటమ్మ మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్ కు తరలించారు. చీమకుర్తి నుండి సదరు ఆటో ఒంగోలు వెళుతున్నది. పేర్నమిట్ట సమీపానికి ఆటో చేరుకునేసరికి ఈ ప్రమాదం ఏర్పడినది. ఒంగోలు తాలూకా సబ్ ఇన్స్పెక్టర్ హరిబాబు దీనిపై కేసు నమోదు చేశారు. ఆటో డ్రైవర్ శ్రీనివాసరావు తో పాటు మరొక ముగ్గురు గాయాలకు లోనై ఒంగోలు రిమ్స్ లో చికిత్స పొందుతున్నారు.

## మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం



నిజాంపట్నం, మేజన్‌న్యూస్: వర్షా కాలం మొదలైంది ఆయా గ్రామాలలో కార్యదర్శులు, సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉండి విశ్వ జరాలు తలెత్తకుండా గ్రామంలో బీచింగ్ చల్లించి ప్రజలకు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం మండల కేంద్రం నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ ఎంపీడీ వో కుమార స్వామి అధ్యక్షుతన ముఖ్య అతిథిగా సుబ్బయ్య పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ మొదలు రైతులకు అధికారులు ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోపిదేవి హరినాథ్ బాబు, నాజర్ ఖాన్, వ్యవసాయ అధికారి చుక్క విజయ రాజు, నిజాంపట్నం సహకార పరపతి సంఘం చైర్మన్ మైలా నరేష్ యాదవ్, కూచినపూడి సహకార పరపతి సంఘం చైర్మన్ దాసరి వెంకటేశ్వరరావు (డివిఆర్), ఎంఈఓ శేషగోపాలం, సర్పంచులు, కార్యదర్శులు, అంగన్వాడి అధికారులు, ఎంపీటీసీలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి




అద్దంకి, మేజర్‌న్యూస్: మొక్కజొన్న పొలాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మైలవరం, ఉప్పలపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మంగళ వారం కురిసిన భారీ వర్షాలకు మొక్కజొన్న సాగు చేసిన పొలాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. 30 రోజుల లోపు ఉన్న మొక్కజొన్న పొలాల్లో నీరు నిల్వ ఉన్నట్లయితే వెంటనే బయటకు వెళ్లగట్టాలని,తేమ అధికం గా ఉన్న చోట ఎకరాకు 30 కేజీ ల యూరియా మరియు 25 కేజీ ల పొటాష్ చల్లుకోవాలని తెలిపారు. ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. అన్నదాత సుఖీభవ పథకం కి సంబంధించిన ఎన్ పీ సీ ఐ ఇనాక్టివ్ ఉన్న రైతులు మండలం లో ఇంకా 158 మంది రైతులు ఉన్నారని వారి పేర్లు సంబంధిత గ్రామ రైతు సేవా కేంద్రాలలో అందుబాటు లో ఉంచామని, ఆ రైతులు వెంటనే బ్యాంకు కి వెళ్లి వారి ఖాతా లకు ఆధార్ నంబర్ అనుసంధానం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో గ్రామ నాయకులు దివికోలు రాధకృష్ణమూర్తి, భైరపునేని సుందరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు పవన్ సాయి, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు ఆత్మ బి.టి.యం. శేషారావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపినేత గృహప్రవేశ వేడుకల్లో బడేనాయబ్ రసూల్, నాయకులు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామపంచాయతీ టిడిపి అధ్యక్షుడు, మండల టిడిపి సీనియర్ నాయకులు అమడసాని బాలకేశవరెడ్డి అదేవిధంగా అమడసాని బాలచంద్రారెడ్డి నూతనంగా నిర్మించిన గృహప్రవేశం వేడుకల్లో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెం గయ్య, కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు, మండల టిడిపి సీనియర్ నాయకుడు షేక్ బడేనాయబ్ రసూల్(చంద్రాపూర్, మహారాష్ట్ర) పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా బాలకేశవరెడ్డి, బాలచంద్రారెడ్డి నిర్వహించిన సత్యనారాయణస్వామి పూజల అనంతరం బడేనాయబ్ రసూల్,వెంగయ్యలు బాలకేశవరెడ్డి,బాలచంద్రారెడ్డిలకు వెంకటేశ్వర స్వామి జ్ఞాపికను అందజేసి మర్యాదపూర్వకంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బి.వెం గయ్య, షేక్ బడేనాయబ్ రసూల్, రామకృష్ణం రాజు,బొబ్బారి రమేష్,బత్తుల వెంకటాద్రి, కామనబోయిన వెంకటస్వామి (సర్పంచ్),ఎస్పీ నాయుడు, ఆర్.కె.వలి బ్రదర్స్, గోనుశ్రీని వాసులురెడ్డి,షేక్ రజాబ్ బ్రదర్స్,వెంకటకొండ య్య,పి.నారాయణ రావు, చందలూరి కాశయ్య బ్రదర్స్, కాలు వనరసయ్య, శేఖర్, సుబ్బయ్య, సూర్యప్రకాష్, మున్నా,స్థానిక అభిమానులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో ముత్తుముల దంపతులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు మండలం, పొదలకొండపల్లె గ్రామంలో గాజులపల్లి జమాల్ రెడ్డి గారి కుమారుడు చి. జనార్దన్ రెడ్డి మరియు చి.ల.సౌ హర్షవర్ధినిలకు జరిగిన వివాహా కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మరియు వారి సతీమణి పుష్పలీల ముఖ్య అతిధులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, స్థానిక నాయకులు జయరామిరెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, అంబవరం శ్రీనివాసరెడ్డి పాల్గోన్నారు..



## వరినారు కొసలు తుంచితే గుడ్ల సముదాయం నాశనం

నగరం, మేజర్‌న్యూస్: కాండం తొలిచే పురుగు ఆకు చివరి భాగంలో గుడ్లు పెడతాయని, వరి నాట్లు వేసే పొలంలో వరినారు కొసలు తుంచి నాటితే వాటి గుడ్ల సముదాయం నాశనం అవుతుందని రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. లక్ష్మి అన్నారు. బుధవారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ నారు కొసలు తుంచటం వలన ఆకుచుట్టు పురుగు, కాండం తొలిచే పురుగు ఉధృతిని తగ్గించవచ్చన్నారు. అనంతరం ఆమె బాపట్ల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం. ఉషా, మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబులతో కలిసి క్షేత్ర సందర్శన చేసి వరి నారుమళ్ళు, పచ్చిరొట్ట పైర్లను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకుడు ఎ. నాగరమేష్, రైతులు పాల్గొన్నారు.



## శతుకుపాడులో పొలం పిలుస్తోంది

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కూలీల కొలత టైం కలిసి రావడం పురుగుల నియంత్రణ త్వరగా ఉండటం చర్చించుకునే కార్యక్రమం బుధవారం సతుకుపాడులో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం ఏవో ఐ కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమం కు ఆత్మ ఒంగోలు డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ విజయనిర్మల రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింద న్నారు. సింగరాయకొండ వ్యవసాయ సంచాలగురు విజయనిర్మల కుమారి పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల





# జిల్లాల విభజన అస్తవ్యస్తంగా చేపట్టిన వైకాపా

## నెల్లూరులో కలిపిన కొండపిలోని పలు గ్రామాలను ప్రకాశంలో కలపాలి
## మంత్రివర్గ ఉప సంఘాన్ని కోరిన మంత్రి డాక్టర్ స్వామి
## మార్కాపురం జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను మంత్రివర్గ ఉపసంఘానికి వినతి

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

గత వైసీపీ ప్రభుత్వం జిల్లాల విభజన ప్రక్రియ అస్తవ్యస్తంగా చేపట్టిందని, నెల్లూరు జిల్లాలో ఉన్న కొండపి నియోజకవర్గంలోని పలు గ్రామాలను తిరిగి ప్రకాశంలో కలపాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి జిల్లాల పేర్లు, సరిహద్దులు మార్పులపై ఏర్పాటైన మంత్రుల కమిటీని కోరారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో మంత్రి వర్గ ఉపసంఘం సభ్యులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, బీసీ జనార్ధన్‌రెడ్డి, సత్య కుమార్‌యాదవ్‌లను కలిసి వినతిపత్రం అందజేశారు. కొండపి నియోజకవర్గంలోని జరుగుమల్లి మండలం రామనాథపురం (ఎన్.వి.వి.కండ్రిక) ఒక వీధి ప్రకాశం జిల్లా, మరొక వీధి పాలుకూరు పంచాయతీ నెల్లూరు జిల్లా పరిధిలో ఉందని, ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం నందనవనంలో కలపాలని కోరారు. జరుగుమల్లి మండలంలోని యడ్లూరిపాడు మండల కేంద్రానికి చాలా దూరంలో ఉందని, దీనిని పొన్నలూరు మండలంలో కలపాలని కోరారు. ప్రకాశం జిల్లా ఏర్పాటు ఆవశ్యతను మంత్రి స్వామి వివరించారు.

ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలుకు మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం పరిసర గ్రామాలు చాలా దూరంలో ఉన్నాయని, ఏదైనా పనుల మీద జిల్లా కేంద్రానికి ఈ ప్రాంత ప్రజలు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారన్నారు. మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తే పశ్చిమ ప్రకాశం ప్రజలకు మేలు జరుగుందని మంత్రి స్వామి మంత్రి వర్గ ఉపసంఘానికి వివరించారు.

# ఇచ్చిన మాట నెరవేర్చే నాయకుడే చంద్రబాబు

## మహిళల ఆర్థిక అభివృద్ధే కూటమి లక్ష్యం - ఆగస్టు 15న మహిళలకు పండగరోజు
## మహిళల ఉచిత బస్సు ప్రయాణం స్త్రీశక్తి పథకం అమలుకు శ్రీకారం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ఇచ్చిన మాట నెరవేర్చే నాయకుడే ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు హామీ ఆగస్టు 15న ప్రారంభించడం మహిళల్లో ఒక పండుగ రోజు అని దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మహిళలకు ఇచ్చిన మాట నెరవేర్చు కోలేవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నారు. మహిళల ప్రయాణ రద్దీని దృష్టిలో ఉంచుకొని ఇబ్బందులు తలెత్తకుండా బస్టాండ్‌లో తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని తెలియజేశారు.

**ప్రజలు జాగ్రత్తలు పాటించాలి**

రెండు రోజులుగా తుపాను దృష్ట్యా కుండపోత గా కురుస్తున్న వర్షాలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు వహించాలని డాక్టర్ లక్ష్మి కోరారు. వాగులు, వంకల వైపు బాటసారిలు, పశువుల కాపర్లు పిల్లలు, పెద్దవాళ్లు వెళ్లవద్దని కోరారు. అదే విధంగా పొలాలకు వెళ్లాల్సిన వచ్చిన రైతులు కూడా జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఎప్పటికప్పుడు రెవెన్యూ, పోలీస్, గ్రామ సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు, మండల సిబ్బంది, కూటమి నాయకులు ప్రజలకు ఎప్పటికప్పుడు సహాయాన్ని అందించాలని కోరారు.

## వర్షాలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలి: కలెక్టర్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఈ దిశగా తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బుధవారం తహసీల్దార్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. లోతట్టు ప్రాంతాలు, కూలిపోయే అవకాశం ఉన్న పాత ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. చిన్నారులు, మహిళలు, గర్భిణీలు, వృద్ధులపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. వీఆర్ఏ, వీఆర్వోలను ఆయా ప్రాంతాలలో కాపలాగా ఉంచాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఎదురైనా, సహాయం అవసరమైనా ప్రజలు వెంటనే జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చేలా కలెక్టరేట్లో 1077టోల్ ఫ్రీ నంబరుతో ఈనెల 16 వరకు 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు.







# చేనేతలకు వెన్నుదన్నుగా సీఎం చంద్రబాబు

## చేనేతలకు దేశ విదేశాల్లో గుర్తింపు తెచ్చేలా కూటమి కృషి
## నారా బ్రహ్మణితో చేనేత వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: నేతన్నల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మంగళగిరి గోలివారివీధిలో బుధవారం లక్ష్మీ శారీస్ వారి చేనేత వస్త్ర దుకాణాన్ని నారా బ్రహ్మణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేనేత వస్త్ర పరిశ్రమను ఆదుకునేందుకు ఆనాడు ఎన్నికల్లో యువ నేత మనస్ఫూర్తి ప్రదాత నారా లోకేష్‌బాబు మాట నిజం చేస్తున్నారని చెప్పారు. చేనేత పరిశ్రమను ఆదుకునేందుకు దేశ విదేశాలలో మంచి గుర్తింపు తెచ్చేందుకు విస్తృత మార్కెటింగ్ ప్రభుత్వ సహాయంతో ముందుకు తీసుకువెళు తున్నారన్నారు. అందులో భాగంగా మంగళగిరిలో నారా లోకేష్ సతీమణి బ్రహ్మణి చేనేత వస్త్ర దుకాణాన్ని ప్రారంభించి చేనేతలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మరోసారి మన మంచి ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే కార్యక్రమం జరుగుతుందని డాక్టర్ లక్ష్మీ స్పష్టం చేశారు. బ్రహ్మణికి డాక్టర్ లక్ష్మీ అభినందనలు తెలిపారు. నూతనంగా ప్రారంభించిన చేనేత వస్త్ర దుకాణంలో శారీని కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించారు. పలువురు మహిళా నేతలు మంగళగిరి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తీవ్ర మోసాలు చేసిన కంపెనీలపై తీసుకున్న చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్ : తీవ్ర మోసాలు చేసిన కంపెనీలపై తీసుకున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. గత 5 సంవత్సరంలో తీవ్ర మోసాలు చేసిన కంపెనీలపై సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసు వారు చేసిన దర్యాప్తులు, మోసాలు, విలువ, తీలుసుకున్న చర్యల, శిక్షల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డు రవాణా, జాతీయ రహదారులు మంత్రిత్వ శాఖల సహాయక మంత్రి హర్ష్ మల్హోత్రా వివరణ ఇచ్చారు. తీవ్ర మోసాలు చేసిన కంపెనీలకు సంబంధించి దేశంలో 2020-21లో 94 కేసులు, 2021-22లో 95 కేసులు, 2022-23లో 83 కేసులు 2023-24లో 70 కేసులు, 2024-25లో 61 కేసులు ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసు దర్యాప్తులోవున్నాయని, సంబందిత అధికారి ప్రాసిక్యూషన్ పిర్యాదులు ఆమోదంపై ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసు దర్యాప్తులు చేస్తుందని తెలిపారు. 2020-21లో 7 కేసులు, 2021-22 లో 13 కేసులు, 2022-23లో 19 కేసులు 2023-18లో 70 కేసులు మరియు 2024-25లో 22 కేసుల దర్యాప్తులు పూర్తికాగా, వరుసగా 7,5,6,7,3, 2 కేసులపై తీర్పులు ఇవ్వడం, శిక్షలు విధించడం జరిగిందని కేంద్రమంత్రి తెలియజేశారు.

# చదువుల్లోనే కాదు.. ఆటల్లోనూ నెంబర్ వన్

## జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో విజేతగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: భాగ్య నగర్ శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో 13 స్కూల్స్ పాల్గొనగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్ భాగ్యనగర్ బ్రాంచ్ విద్యార్థులు విన్నర్స్ గా విజయం సాధించారు. విజేతగా గెలిచిన టీం మెంబర్స్‌కు రీజనల్ ఇంచార్జ్ ఆర్.అనిల్‌కుమార్ అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి స్పోర్ట్స్ స్పోర్ట్స్ వల్ల విద్యార్థుల్లో పోటీతత్వం విద్యార్థుల్లో శారీరిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ బ్రాంచ్ ప్రిన్సిపల్, పి.పావని, వీటి జోనల్ ఇంచార్జ్ రామారావు, స్కూల్ ఛీం, శివ, పి.ఈ.టి గోపి, స్కూలు ఏవో, రామకృష్ణ ఉపాధ్యాయులు విద్యార్థులందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు.

# ఉపాధి హామీలో బోగస్ మస్టర్లకు చెక్



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో సాంకేతిక మార్పులు వస్తున్నా మస్టర్ల మాయాజాలానికి అడ్డుకట్ట పడటం లేదు. బోగస్ మాస్టర్ల కట్టడి చేయడం అధికారులకు సవాల్ మారింది. దీని దృష్టిలో పెట్టుకుని కొత్త విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చారు. మండలంలో ఇక నుంచి ముఖ ఆధారిత హాజరు అమలు చేయనున్నారు. కృతిమ మేధ(ఏఐ) ఆధారిత వ్యవస్థ ద్వారా సమాచారం పక్కాగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే కొత్త విధానంలో మండలంలో ఉపాధిహామీ సిబ్బంది హాజరు వేస్తున్నారు. ముఖ ఆధారిత హాజరుకు సంబంధించి మస్తర్ల నమోదులో క్షేత్ర సహాయకులు అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఇప్పటికే అనేక సార్లు సామాజిక తనిఖీల్లో వెలుగు చూశాయి. ఇప్పటి వరకు పనులకు వచ్చిన వారికి హాజరు వేసేందుకు వేతనదారులను ఒక చోట ఉంచి ఫొటో తీసి అప్లోడ్ చేసేవారు. కొందరు క్షేత్ర సహాయకులు జాబ్ కార్డులేనివారిని సైతం ఫొటోలు తీసి మస్టరు వేసేవారు. ఆ మేరకు ప్రభుత్వం బిల్లులు చెల్లించేది. దీని వల్ల ప్రజాధనం దుర్వినియో గమ వుతున్నా.. అధికా రులు బాధ్యులకు అపరాధ రుసుంవిధిం చడం.. మళ్లీ యథావిధిగా వారి పని వారు చేసుకోవడం సాధారణమైంది.



**ఏఐ సాంకేతిక అనుసంధానంతో హాజరు**

కొత్త విధానంలో చిత్రంలో ఎంత మంది ఉంటే అంత మందికే హాజరు నమోదవుతుంది. ఫలితంగా సులభంగా పనికి వచ్చే వారి సంఖ్యను గుర్తించి..వారికే మాత్రమే మస్టర్లు నమోదు చేసే అవకాశం కలుగుతుంది. దీనికి తోడుగా సమాచారాన్ని ఏఐ సాకేతిక ఆధారిత వ్యవస్థ ద్వారా డేటాబేస్కు అనుసంధానం చేస్తారు. సిబ్బంది తీసిన ఫొటోలు ఉన్నవారు జాబ్ కార్డులు ఉన్నవారా.. లేనివారా..? అనేది కూడా గుర్తించేందుకు వీలుంటుంది. ఎవరుపడితే వారి పేరున హాజరు నమోదు చేయడం ఇక నుంచి వీలుపడదని ఉపాధి హామీ ఏపిఓ మోషే అన్నారు.చెబుతున్నారు.

**చేసిన పనులు మళ్ళీ చేయలేరు..**

ఉపాధి హామీ పథకంలో గుర్తించిన పనులు చేసేటప్పుడు జియోట్యాగ్ చేయనున్నారు. దీని వల్ల శాటిలైట్ ఫోటోకు ఆ వివరాలు అనుసంధానమవుతాయి. రెండోసారి అవే పనులు చేసేందుకు ప్రయత్నిస్తే తెలిసిపోతుంది. మొదట చేపట్టిన పనుల సమాచారం ప్రత్యక్షమవుతాయి.

**పారదర్శకంగా చెల్లింపులు..: ఉపాధి హామీ పథకం పనుల్లో**

ముఖ ఆధారిత హాజరు ఇప్పటికే అమలు చేసున్నము. దీని వల్ల బినామీ వేతనదారులను కట్టడి చేసున్నము.పారదర్శకంగా వేతనదారులకు చెల్లింపులు జరుగుతాన్నాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలు హాజరు వేస్తున్నారు. కొత్త విధానంపై క్షేత్రస్థాయి సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉన్నారు.



## హెల్పింగ్ హాండ్ చేయూత అభినందనీయం

మార్టూరు, మేజర్‌న్యూస్: హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మార్టూరు గ్రామం విజయనగర్ కాలనీలో నివసిస్తున్న అంబటి నాగేశ్వరరావు అనే వికలాంగ సోదరునికి మార్టూరు మండలంలోని చిమ్మిరిబండ గ్రామంలో నివసిస్తున్న దుడ్డు అంజయ్య, దుడ్డు పెద్దమ్మాయి, దీర్ఘ కాలముగా అనారోగ్యం పాలైన దంపతులకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం మరియు 25 కేజీల బియ్యం బస్తా కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కమిటీ అధ్యక్షులు పఠాన్ ఖదర్ వలి, ఉపాధ్యక్షులు షేక్ భాషా కేబుల్, సెక్రటరీ పుట్ట అయ్యప్పస్వామి, బొల్లాపల్లి పౌలు, బి బెన్ని బాబు (రిపోర్టర్), స్థానికులు వి అంజిరెడ్డి, తాళ్లూరి మార్తా శ్రీను, షేక్ అల్లాబక్షు, షేక్ హబిబా, జాష్టి సాంబ శివరావు, ఏ రామారావు, ఎం జనార్ధన్, కే హరిబాబు (రిటైర్ ఎసై పాల్గొన్నారు.



## పేద మహిళలకు కుట్టుమిషన్ వితరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో కొరిసపాడు మండలం రావినూతల గ్రామానికి చెందిన ఎలిజిబెత్ కు 8వేలు విలువ చేసే కుట్టుమిషన్ వితరణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు శశిధర పూర్ణచంద్రరావు మాట్లాడుతూ పూర్వపు అసిస్టెంట్ గవర్నర్, పూర్వపు అధ్యక్షుడు అద్దంకి లేవి ప్రసాద్ జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వారి దాతృత్వానికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అలహరి హరిపసాద్, శ్రీనివాసరావు ఎ.లేవి ప్రసాద్ లక్ష్మారెడ్డి ,శివయ్య, శ్యామ్ బాబు ,సంకా బాబు , షేక్ ఖాజావలి, దివాకర్ రెడ్డి,ఈ టి ఎల్ శ్రీనివా సాయ, ఉబ్బాదేవ పాలన ,మహమ్మద్ రఫీ, షేక్ అంజాద్ భాష తదితరులు పాల్గొన్నారు. మొదలగు వారు పాల్గొన టం జరిగినది. రోటరీ సభ్యులందరూ లేవీ ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేసినారు.

## స్మార్ట్ మీటర్ల వద్దు: సిపిఎం బాలకోటయ్య.



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఈరోజు సిపిఎం పార్టీ గిద్దలూరు ఏరియా కమిటీ సమావేశం బి పూర్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు వి బాలకోటయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రజల మీద విపరీతమైన విద్యుత్ చార్జీల భారాలు కూటమి ప్రభుత్వం వేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు విద్యుత్ భారాలు మోపిందని అన్నారు. ఆదాని స్మార్ట్ మీటర్లు గృహాలకు బిగించడాన్ని ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. విద్యుత్తు స్మార్ట్ మీటర్లు ఇప్పటికే వ్యాపార సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ కార్యాలయాలు బిగించడం జరిగిందని, గృహాలకు బిగిచ్చేందుకు కూటమి ప్రభుత్వం మొన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం చేసిందని అన్నారు. ఒకపక్క ప్రజలు, ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా స్మార్ట్ మీటర్లు బిగిస్తుందని అన్నారు. ఈ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు ప్రజా సంఘాలు ప్రజాస్వామికవాదులు ఐక్య పోరాటాలకు భవిష్యత్తులో సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు టి ఆవులయ్య బి నరసింహులు పాల్గొన్నారు.



## దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలి

నగరం, మేజర్‌న్యూస్: ఇంటి పరిసరాల్లో కొబ్బరిబోండాలు, పాత టైర్లు, ఖాళీ డబ్బాలు, పనికిరాని వస్తువులు తొలగించి దోమలు పుట్టకుండా, కుట్టకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు అన్నారు. బుధవారం డెంగ్యూ వ్యాధిని నివారించేందుకు జాతీయ కీటకజనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన నగరంలో ఆయన దగ్గరుండి రహదార్లు, మురుగు కాల్వలు క్లీనింగ్ చేయించి బ్లీచింగ్ చల్లించారు. నీటి నిల్వలు లేకుండా పూర్తిస్థాయిలో జాగ్రత్త వహించాలని, కుళాయిల వద్ద నీటి నిల్వలుండకుండా చూడాలన్నారు. అనంతరం దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పి. వెంకటేశ్వరరావు, సచివాలయ, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## 20వ రోజు కామాక్షి అమ్మవారి శ్రావణమాస పూజలు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలోశ్రావణమాసం పర్వదినాలలో భాగంగా 20వ రోజు బుధవారం వుట్ల పూజ్య నరసింహారావు-మాధవి దంపతుల గృహములో శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన పారాయణ మరియు సత్సంగము జరిగినది. ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ భక్తి మార్గాలు నవవిధ రకాలని తెలిపారు. ఒకటి శ్రవణం, కీర్తన, స్మరణం,పాద సేవ, దాస్యము, వందనము,ఆత్మ నివేదన,అర్చన, స్నేహం ఏ విధంగా కొలిచిన దైవాన్ని చేరవచ్చునని పేర్కొన్నారు. ఒక్కొక్కరిలో ఒక్కొక్కటి ఎందుకు ఆసక్తి కలుగుతుంది అలా భగవంతుడిని చేరే మార్గాలుగా తెలియజేశారన్నారు. కార్యక్రమంలో మాటూరు స్వరూప, పెనుగొండ నాగరాజు,ఎండూరు సూర్యప్రభ, దర్శి శశికళ,టి సుజాత, పావని, పద్మావతి, కాగిత నిర్మల, ఇందిరా,విజయలక్ష్మి కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## డెంగ్యూ వ్యాధిని నివారణకు చర్యలు

నగరం, మేజర్‌న్యూస్: డెంగ్యూ వ్యాధిని నివారించేం దుకు జాతీయ కీటకజనిత వ్యాధి నియంత్రణ కార్యక్ర మంలో భాగంగా మండలంలోని 27 గ్రామ పంచాయితీల్లో ప్రతి ఇంటికీ, పాఠశాలలకు సచివాలయ సిబ్బందితో గోడ పత్రికలను పంపిణీ చేశారు. బుధవారం మండల వ్యాప్తం గా పంపిణీ చేసేందుకు 12 వేల ఐఈసీ ఫాంప్లెట్లు, 150 గోడ పత్రికలను ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు ప్రారంభించారు. మెరుగైన పారిశుద్ధ్యం కోసం, దోమల ఉధృతిని అరికట్టేందుకు ప్రతి గ్రామంలో ఫాగింగ్ చేయించారు. మురుగు కాల్వలు, రహదార్లు శుభ్రపర్చి, బ్లీచింగ్ చల్లించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయితీల కార్యదర్శులు, సచివాలయ, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



## క్విజ్ పోటీ విజేతలకు బహుమతులు ప్రధానం

మార్టూరు, మేజర్‌న్యూస్: గ్రామంలోనే రాయల్ పయనీర్స్ స్కూల్ నందు ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా స్కూల్ పిల్లలకు జనరల్ నాలెడ్జ్ క్విజ్ కార్యక్రమం నిర్వహించారు.నేటి బాలలే రేపటి పౌరులుగా భావించి భావితరాలకు చిన్నారులకు ఉపయోగపడే విధంగా ఆరు గ్రూపులుగా విభజించి ప్రశ్నలు అడగడం జరిగినది. స్కూల్ చిన్నారులకు ఈ గ్రూపు 70 మార్కులతో ఫస్ట్ ప్రైజ్ విజయం సాధించారు. ఈ క్విజ్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ అధ్యక్షులు మాదాల సాంబశివరావు,కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, మాజీ అధ్యక్షులు చెన్నుపాటి బసవ రాములు పాల్గొన్నారు.

## రైతులు ఈపంట నమోదు చేయించుకోవాలి



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మం డలంలోని రైతులు తాము వేసిన పంటలకు తప్పనిసరిగా ఈపంట నమోదు చేయించుకోవాలని అదే విధంగా ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకం కింద రుసుం చెల్లించి పంటలకు భీమా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబు తెలిపారు.బుధవారం మండలంలోని అరివేముల,ఉప్పలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ఏఓ రైతులు వేసిన పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణకు అధికదిగుబడి సాధించడానికి పలుసూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఏవో మధుబాబు, వ్యవసాయ సహాయకులు యన్.రమేష్,ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

## నీట మునిగిన వరి పంట



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలంలోని మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కు కొల్లూరు మండలంలోని అనం తవరం, చినపులివర్రు, కొల్లూరు, క్రాప, రావికంపాడు,ఈపూరు గ్రామాలను కొల్లూరు మండలం మండల వ్యవసాయ అధికారి వి నరేంద్రబాబు వ్యవసాయసిబ్బంది సందర్శించి అధికంగాకురిసిన వర్షాలవల్ల మునిగిన వరిపంటలను సందర్శించి సుమారు ఆయా గ్రామాల్లో 1025 ఎకరాలు పంట మునిగిందని మండల వ్యవసాయ అధికారి వి నరేంద్రబాబు బుధవారం తెలియజేశారు.



## పొలం పిలుస్తుంది

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గొల్లపల్లి మరియు రోలుగుంపాడు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిపి.జోష్ణదేవి నిర్వహించారు. వ్యవసాయ పథకాలు గురించి రైతులకు తెలియజేశారు. పంటల బీమా పథకము రేపటితో ముగుస్తుందని తెలియజేశారు. అర్హులైన రైతులు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని సూచించారు. అన్నదాత సుఖీభవ పథకంలో అర్హులై నగదు జమ కాని రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి వారి సమస్యను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. ఖరీఫ్ ఈ పంట నమోదులో ప్రతి ఒక్క సర్వే నెంబర్ను రైతులు విధిగా నమోదు చేసుకోవాలని సూచించారు. గొల్లపల్లి గ్రామంలో సాగుచేసిన మెట్ట వరి పొలాలను వారు సందర్శించి రైతులతో మెట్ట వరి సాగు పద్ధతులపై చర్చించారు. మెట్టవరి సాగు అంటే నీరు నిలవని భూములలో వరిని సాగు చేసే పద్ధతి వెదజల్లే పద్ధతి లేదా డ్రై సీడింగ్ అని అంటారు. మెట్ట వరి సాగులో నీటి వినియోగంతక్కువగా ఉంటుందనీ , నారు పోయడం, నాటడం వంటి పనులు ఉండవు కాబట్టి సాగు ఖర్చులుతగ్గుతాయని తెలిపారు. అదేవి ధంగా దిగుబడి పెరగడానికి ఆస్కారం ఉంటుందని తెలియజేశారు. ఎందుకంటేవిత్తనాలు నేరుగా భూమిలో నాటడం వలనమొక్కలు బలంగా పెరుగుతాయి. నారు పోసే సమయాన్ని ప్రధానఫలంలోమొక్కలుపెరగడానికి వీలుంటుందని త్వరగా కంకి వేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. కలుపు నివారణకు క్లించర్ 300 ml లేదా నామిని గోల్డ్ ఎకరాకు 80 ml కలుపు మందులను వాడుకొని కలుపుసమస్యనునివారించుకో వాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దేవేందర్ గౌడ్, రైతు సేవ కేంద్రం సిబ్బంది గణేష్,గొల్లపల్లి,మరియురోలుగు0పాడు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## పెరుగుతున్న వరద ఉధృతి పరిశీలించిన తహసీల్దార్

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ప్రకాశం బ్యారేజీ నుండి నీటి మట్టం రేపటిలోగా పెరగనున్నదని తహసీ ల్దారు యం శ్రీనివాసరావు అన్నారు బుధవారం ఆయన రెవెన్యూ సిబ్బందితో కలిసి కృష్ణానది పరివాహక లంక గ్రామాలైన పెదలంక,పెసర్లంక, చింతమోటు గ్రామాలలో పర్యటించి పరిస్థితినే సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.స్థానిక రెవెన్యూ సిబ్బందిని తక్షణ సహాయక చర్యల్లో భాగంగా సురక్షిత ప్రాంతాలను గుర్తించవలసిందిగా ఆదేశించారు.గ్రామ సచివాలయ అధికారులకు ఉద్యోగ విధులలో అలసత్వం పనికిరాదని,రానున్న రెండు మూడు రోజులలో వరద ఉధృతి పెరగనున్న కారణంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని,విద్యుత్ శాఖ వారితోను మండల స్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని తెలిపారు.వారి వెంట డిప్యూటీ తహసిల్దారు శాంతలక్ష్మి,ఇంచార్జ్ ఆర్.ఐ పి. శివరామకృష్ణ,ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు రైతుల ట్రాక్టర్ల విజయోత్సవ ర్యాలీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి కావడంతో పాటు సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు పరిచిన సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం నియోజకవర్గంలోని రైతుల-ట్రాక్టర్ల విజయోత్సవ ర్యాలీని నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం గం 9:30 లకు ప్రారంభమయ్యే ర్యాలీ భట్టిప్రోలు, కొల్లూరు,చుండూరు, అమృతలూరు,వేమూరు మండలాల లోని గ్రామాల నుంచి గం 10:30 లకు వేమూరు చేరుకుంటుందని,గం 11 లకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు వెంకటేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమానికి,మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు,ప్రియతమ నాయకులు నక్కా ఆనందబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగిస్తారని ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు,కార్యకర్తలు,రైతులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెంకటేశ్వరరావు కోరారు.

# బాలికల అదృశ్యం కేసును ఛేధించిన వేటపాలెం పోలీసులు

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం ప్రభుత్వ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న దేశాయిపేట, వేటపాలెం రైల్వే స్టేషన్ ప్రాంతాలలో నివసిస్తున్న ఇద్దరు మైనర్ బాలికలు చిన్ననాటి స్నేహితులు. వారి తల్లిదండ్రులు బాగా చదువుకోవాలని మందలించడంతో, 11 తేదీ ఉదయం కళాశాలకు వెళ్తున్నట్టు చెప్పి వెళ్ళి కళాశాల ముగిసిన తర్వాత కూడా వారు ఇంటికి రాకపోవడంతో, బాలికల తల్లిదండ్రులు కళాశాలలో విచారించి, అదే రోజు సాయంత్రం వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వేటపాలెం ఎస్ఐ పి. జనార్ధన్ కేసు నమోదు చేసిన వెంటనే విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్ పర్యవేక్షణలో,




చీరాల రూరల్ సీఐ పి.శేషగిరి రావు నేతృత్వంలో ఐదు ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. బాపట్ల జిల్లా ఐటీ కోర్ టీం సాంకేతిక సహకారంతో, సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తూ మైనర్ బాలికల ఆచూకీ కోసం గాలించారు. సాంకేతిక సమాచారం ఆధారంగా, గుంటూరు రైల్వే స్టేషన్ పరిసరాల్లో బాలికలు ఉన్నట్టు గుర్తించిన వేటపాలెం ఎస్ఐ వెంటనే అక్కడికి చేరుకుని, వారిని సురక్షితంగా వేటపాలెం తీసుకొచ్చారు.బాలికలు చదువుపై శ్రద్ధ లేకపోవడంతో తల్లిదండ్రులు మందలించడంతో అలిగి ఇంటి నుండి వెళ్లిపోయినట్టు వెల్లడించారు. ఇద్దరికి పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. బాలికలను 24 గంటలలోపు క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పగించడంలో కీలకంగా వ్యవహరించిన చీరాల డీఎస్పీ మోయిన్, చీరాల రూరల్ సీఐ శేషగిరి రావు, వేటపాలెం ఎస్ఐ జనార్దన్, ఇంకొల్లు ఎస్ఐ సురేష్, ఐటి కోర్ బృందాన్ని మరియు ప్రత్యేక బృందాల సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ అభినందించారు.

## నలుగురు అంతర జిల్లాల డీజిల్ దొంగలు అరెస్టు



అద్దంకి, మేజర్‌న్యూస్: రహదారి పక్కన నిలిపిన వాహనాల్లో డీజిల్ చోరీకి పాల్పడే నలుగురుని అద్దంకి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి ఐదు డబ్బాల్లోని 150 లీటర్ల డీజిల్, కారు, పది ఖాళీ డబ్బాలను స్వాధీనం చేసుకున్నారు. అద్దంకి సీఐ ఏ.సుబ్బరాజు అందించిన సమాచారం మేరకు పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం, వెల్లటూరు గ్రామం, సీతారాంపురం తండాకు చెందిన బాలావత్ బాలబాదు నాయక్,బాలావత్ తులసి బాబు నాయక్, మోరజోతు శ్రీను నాయక్, రామావత్ దుర్గాప్రసాద్ నాయక్ ముఠాగా ఏర్పడ్డారు. రహదారి పక్కన నిలిపి ఉంచిన బస్సులు, లారీల అయిల్ ట్యాంకర్ నుంచి పైపు సాయంతో డీజిల్ లాగేస్తుంటారు. వీరిపై సంతమాగులూరు, భట్టిప్రోలు, కారంపూడి, బండ్లమోటు పోలీస్ స్టేషన్లలో డీజిల్ దొంగతనం కేసులు నమోదయ్యాయి. ఈనెల 10వ తేదీ అద్దంకి పట్టణం రాంనగర్ సమీపం లోని పెట్రోలు బంకు వద్ద ఉన్న ట్రావెల్స్ బస్సులో నుంచి డీజిల్ అపహరించిన సంఘటనపై బాధితుడు ఎం. శివశంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. దొంగిలించిన డీజిల్ ను డబ్బాలో ఉంచి అమ్ముకునేందుకు ఈ ముఠా బుధవారం మధ్యాహ్నం అద్దంకి వైపు వస్తున్నారు. శింగర కొండ మలుపు 99 అడుగులు అభయాంజనే యస్వామి విగ్రహం వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులకు అని కటటపడటంతో అను మానించి. అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. దొంగతనాన్ని అంగీకరించడంతో ఆరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు సీఐ వెల్లడించారు.




## ఘనంగా జెడి శీలం 72వ పుట్టినరోజు వేడుకలు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మాజీ కేంద్ర మంత్రివర్యులు జెడి శీలం 72వ జన్మదిన సందర్భంగా బాపట్ల పట్టణం అయ్యప్ప స్వామి గుడి, రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంట అంజి బాబు ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ బాపట్ల పట్టణ అధ్యక్షుడు ధోనిపూడి దేవరాజు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి సీట్లు పం చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా బాబురావు, శిలం సాగర్, జోగి సురేష్, ధోనిపుడి రవి, దేవరకొండ రాము, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవిన్యూ రికార్డులను పరిశీలించి విచారణ జరపాలి

పొదిలి, మేజర్‌న్యూస్: రెవెన్యూ రికార్డుల్లో అక్రమంగా పేర్లను నమోదు చేసుకున్న విషయంపై విచారణ జరిపించి అక్రమ చర్యలను అడ్డుకొని తనకు ప్రాణహాని జరక్కుండా చూడాలని మండలంలోని అన్నవరం గ్రామానికి చెందిన పులి చిన్న నాగిరెడ్డి పొదిలి పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ వి వేమనను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్నవరం గ్రామ సర్వే నెంబర్ 75 లో కొత్త పులి ఓబుల కొండయ్య ,ఎర్రం రెడ్డి వీరారెడ్డి ,ఎర్రం రెడ్డి చిన్న చెన్నయ్య, పులి నాగయ్య పేర్ల మీద 39.40 ఎకరాలు పట్టాదారులుగా రెవిన్యూ శాఖ నమోదు చేసి ఉన్నారన్నారు. ఒక్కొక్కరికి 9.85 ఎకరాలు హక్కు కలిగి ఉన్నామని అయితే అందులో ఒక వాటాదారుడైన కొత్త పులి ఓబుల కొండయ్య పట్టాదారుని పేరు పై ఉన్న భూమిని ఆక్రమించుకొని లాభార్జన పొందాలనే ఉద్దేశంతో తప్పుడు దస్తావేజులు సృష్టించారన్నారు. అందులో కొత్తపు బ్రహ్మ రెడ్డి, కొత్త పులి వెంకటరెడ్డి, కొత్త పులి రమణారెడ్డి ,కొత్త పులి కొండారెడ్డిలు వారి పూర్వీకులు హక్కు కలిగిన 9.85 సెంట్లకు మించి ఫోర్జరీ దస్తావేజులు తయారుచేసి పొదిలి రెవిన్యూ వారిని తప్పుడు దోవ పట్టించి 19.70 సెంట్లు రెవెన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఆ వ్యక్తులు దొంగ కాగితాలు సృష్టించి మాకు చెందిన భూమిని కబ్జా చేసి అక్రమ చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. పొలం జోలికి వస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారు అన్నారు. దీనిపై విచారణ జరిపించి ఫోర్జరీ వేలిముద్రలతో తప్పుడు దస్తావేజులను సృష్టించి రెవిన్యూ రికార్డుల్లో అక్రమంగా పేర్లు నమోదు చేసుకున్న వారిపై చర్యలు చేపట్టి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## వివాహవేడుకలో మాజీ ఎమ్మెల్యే

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: తెలుగు ముత్యాల వర్తకుల సంఘం ప్రతినిధి బోయిడి ప్రసాద్ కుమారుడు నిఖిల్ సాయి శ్రీయల వివాహ వేడుకల సందర్భంగా మంగళవారం రాత్రి హైదరాబాద్ జియంఆర్ పంక్షన్ హాలు నందు సంగీత్ వేడుకల్లో కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కదిరి బాబురావు, కె.వి.ప్రకాశరావు, కదిరిపార్ధసారధి,సుంకర అంజనాద్రి, కదిరిబాలకృష్ణ,యస్.వెంకటాద్రి, వాకాసత్య నారాయణ, జె.భాస్కర్,బాబ్జి, కె.పి.నాయుడు, యస్.రావి, వి.నరసయ్య, యన్.ప్రకాష్, బోయిడి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ కూలీలకు అంతరాయం

త్రిపురాంతకం, మేజర్ న్యూస్.. గత రెండు రోజులుగా ఎడతెరపకుండా నిరంతరాయంగా కురుస్తున్న జడివాన ముసురు జల్లులకు నిత్యం కూలీనాలీ చేసి కుటుంబాలను పోషించుకుంటున్న వ్యవసాయ కూలీలకు అంతరాయం ఏర్పడటంతో వ్యవసాయ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షం వల్ల వరినార్లు పోసుకున్న రైతులకు కొంత మేలు కలిగించినప్పటికీ మొక్కజొన్న పెసర మినుము వంటి పంటలు సాగుచేసిన రైతులకు కూలీలతో పెసరకాయలు కోయాలన్న మొక్కజొన్నకు మందు పెట్టాలన్న పండిన మినుము కోయాలన్న ఈ ముసరువానకు అంతరాయం ఏర్పడి ఈ రైతులకు వర్షం వల్ల పెసరకాయలు మినప కాయలు తడిసి పోవడం వల్ల రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయ కూలీలకు పనులు లేక ఇబ్బందులకు గురవుతున్నా మనీ వ్యవసాయ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్లు పంపిణీ



బాపట్ల మేజర్ న్యూస్బాపట్ల శాసనసభ్యులు వేగెశన నరేంద్ర వర్మ ఆదేశాలతో బాపట్ల మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం కమిషనర్ రఘునాథరెడ్డి చేతుల మీదగా రెయిన్ కోట్లు పంపిణీ చేశారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా వర్షాలు పడుతున్న కారణంగా రైన్ కోట్లు ధరించి పనులకు వెళ్లాలని కమిషనర్ సూచించారు .రెయిన్ కోట్లు అందజేసిన కమిషనర్ కు పారిశుద్ధ్య కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.







# అనుకున్న పదవే వరించింది

పొత్తు ధర్మ విధేయునికి దక్కిన గౌరవం
ఒంగోలు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా షేక్ రియాజ్
ఎమ్మెల్యే దామచర్ల ప్రత్యేక చొరవతో జనసేన ఖాతాలోకి "ఒడా" కుర్చీ
ప్రకాశం జనసేనలో రియాజ్‌ది చెరగని ముద్ర - జనసేనానికి ఆత్మీయునిగా, పార్టీకి విధేయునిగా మన్ననలు
ఒంగోలులో జనసేన సంబరాలు - షేక్ రియాజ్‌కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ అనుకున్నదే జరిగింది. కూటమి పాలనలో పొత్తు ధర్మ విధేయునిగా ఉన్న షేక్ రియాజ్‌కు ఒంగోలు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రత్యేక చొరవతో ఒడా కుర్చీ జనసేన ఖాతాలోకి వెళ్లింది. తొలుత ఒడాను షేక్ రియాజ్‌కు ఇవ్వాలని భావించిన ప్పటికీ ఆ ప్రయత్నానికి బ్రేకులు పడ్డాయి. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమించి గౌరవించింది. కాని ఆ పదవికి టెక్నికల్ సమస్యలు ఉండటంతో షేక్ రియాజ్ ఆ పదవి బాధ్యతలు చేపట్టలేదు. దీంతో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ క్రమంలో జిల్లాలోని టిడిపి ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయిలో పెద్దలతో మంతనాలు చేసి ఒంగోలు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (ఒడా) నామినేటెడ్ పదవి షేక్ రియాజ్‌కు కేటాయించేలా ప్రయత్నాలు జరిగాయి. ఈ క్రమంలో రాష్ట్ర స్థాయి పదవి ఇచ్చిన్నప్పటికీ టెక్నికల్ సమస్యలు ఉండటంతో సుధీర్ఘంగా ఆలోచన చేసి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల సిఫారస్సును పరిగణలోకి తీసుకొని ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్‌కు ఒడా పదవిని కేటాయించినట్లు సమచారం. ఏదిఏమైనా మొదటి నుండి పొత్తు ధర్మానికి విధేయునిగా ఉంటూ ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ గెలుపులో భాగస్వామి అయి వారితో సన్నిహితంగా ఉంటున్న షేక్ రియాజ్‌కు ఎంతో కీలకమైన పదవి రావడంపై సర్వత్రా ప్రకాశం జనసేనాలో హర్షం వ్యక్తం అవుతోంది. రియాజ్ అనుకున్నది, దామచర్ల ఇవ్వాలనుకున్నది ఒడా కుర్చీ రాజకీయ రంగులు పులుముకుని మళ్లీ జనసేన ఖాతాలోకి రావడంపై టిడిపిలో కొందరిని ఆశ్చర్యానికి గురి చేస్తే జనసేనలో మాత్రం ఆనందం రెంకలు వేసింది.

**ఒంగోలులో జనసేన సంబరాలు....**

ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్‌కు ఒంగోలు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా పదవి రావడంపై ప్రకాశం జిల్లా జనసేనలో సంతోషం అంతులేకుండా పోతోంది. జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో జనసేన బృందం సంబరాల్లో మునిగారు. స్థానిక చర్చి సెంటర్ వద్ద ఒంగోలు నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. బాణా సంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర కార్యదర్శి గోవింద్ కోమలి, సంయుక్త కార్యదర్శులు సుంకర కళ్యాణి, తన్నీరు ఉష, 3వ డివిజన్ అధ్యక్షురాలు షేక్ ముంతాజ్, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 16వ అధ్యక్షులు అల్లూరి శ్రీహరి, వీర మహిళలు నక్క ప్రమీల, అనూష, తదితరులు పాల్గొన్నారు.

**రవి ప్రియ మాల్‌లో...**

ఒడా ఛైర్మన్‌గా షేక్ రియాజ్ నియామకం పట్ల జనసేన ముఖ్య నాయకులు, రవి శంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఒంగోలు వచ్చిన షేక్ రియాజ్‌కు రవి ప్రియ మాల్‌లో ఘనంగా సన్మానించారు. పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవి శంకర్ మాట్లాడుతూ పార్టీకి విధేయునిగా, పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు ఆత్మీయులుగా ఉంటున్న షేక్ రియాజ్‌కు ఒడా పదవిని కేటాయించి గౌరవించడం చాలా ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇంకా రాజకీయంగా పై స్థాయికి వెళ్లాలని,అనేక పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, వీర మహిళలు, అభిమానులు ఉన్నారు.

**షేక్ రియాజ్‌కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే దామచర్ల**

ఒడా ఛైర్మన్‌గా నియమితులైన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌కు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యేను రియాజ్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేసి రియాజ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇంకా అనేక పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఒంగోలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కంది రవిశంకర్, రాంబాబు, టిడిపి నాయకులు ఉన్నారు.






# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

అవసరమైన ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలి - పోలీసు పరేడ్ మైదానాన్ని సందర్శించిన జేసి గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆగస్టు 15న నిర్వహించ బోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు వీలుగా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో అవసరమైన అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, పోలీసు పరేడ్ గ్రౌండ్‌ను సందర్శించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించి, ఆయా శాఖల అధికారులు నిర్వర్తించవలసిన విధులను వారికి వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు వీలుగా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. పోలీసు గౌరవ వందనం, కవాతు, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రముఖులు, ప్రజాప్రతినిధులకు సీటింగ్ ఏర్పాట్లు, ఆహ్వానం, అదేవిధంగా స్వాతంత్ర్య సమరయోధులను గుర్తించి వివరాలను సిద్ధం చేయాలన్నారు. ఉద్యోగులకు అందించే ప్రశంస పత్రాల విషయంలో కాలయాపన కాకుండా ముందుగానే అవసరమైన ఏర్పాట్లు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సంక్షేమ అభివృద్ధిని ప్రతిబింబించేలా, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలతో శకటాలు, స్టాళ్ల ప్రదర్శన ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చిన ఓబులేసు, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, జాన్సన్, డ్వామా, డిఆర్‌డిఏ పీడీలు జోసెఫ్ కుమార్, నారాయణ, డీఈవో కిరణ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి రవి కుమార్, డిడి మైన్స్ రాజశేఖర్, జిల్లా ఉద్యాన శాఖాధికారి గోపీచంద్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కమ్మవారి అభివృద్ధికి తోడ్పడాలి:మండవ మురళీ

కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బ్రహ్మాం చౌదరి నియామకంపై హర్షం
కూటమి ప్రభుత్వానికి కమ్మవారి సేవా సంఘం ధన్యవాదాలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పేద కమ్మవారి అభివృద్ధికి తోడ్పడాలని ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు, రాష్ట్ర కమ్మవారి సేవా సమాఖ్య అధ్యక్షులు మండవ మురళీ కృష్ణ కోరారు. నాదెండ్ల బ్రహ్మాం చౌదరికి కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 నుండి 2024 వరకు చాలా ఇబ్బందులు ఎదుర్కొని నిలబడి పార్టీ కోసం కష్టపడిన నిజమైన కార్యకర్తకు పదవి రావడం ఇవ్వడం హర్షణీయం అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి, మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి హనుమంతురావు మాట్లాడుతూ కార్పొరేషన్ సరిపడ నిధులు కేటాయించాలన్నారు. ఛైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కమ్మవారందరూ వినియోగించుకోవాలని కోరారు. చిడిపోతు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కష్టజీవి, నిస్వార్ధపరుడైన బ్రహ్మాం చౌదరికి పదవి కేటాయించడంపై అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పావులూరి బాపయ్య చౌదరి, భాస్కరరావు, బొడ్డపాటి వెంకట్, యం.చౌదరి, జీ.కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా హైఅలర్ట్: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: భారీ వర్షాలు, వరదల హెచ్చరికల నేపథ్యంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి జిల్లాలో హై అలర్ట్ ప్రకటించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందే విధంగా కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశారు. బాపట్ల కలెక్టరేట్ కంట్రోల్ రూమ్: టోల్ ఫ్రీ :1077, సెల్: 08643220226, రేపల్లె ఆర్డీవో కంట్రోల్ రూమ్ : 08648293795, రేపల్లె తహసీల్దార్ ఆఫీస్ : 9505322959, కొల్లూరు తహసీల్దార్ కంట్రోల్ రూమ్: సెల్ : 7794894544, భట్టిప్రోలు తహసీల్దార్ కంట్రోల్ రూమ్: - 83319 13995, 8712655931.

సూర్య
www.suryaa.com



# జగన్మోహన్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకో..

## రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశ భద్రత కోసం రాజ్యాంగ పరిరక్షణ కోసం దుర్మార్గమైన ఎలక్షన్ కమిషన్ నిర్ణయాలు పైన పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీని దేశ ప్రజలందరూ మెచ్చుకుంటుంటే జగన్మోహన్ రెడ్డి ఓర్వలేక రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఒక ప్రకటనలో ఖండించారు. గత 12 సంవత్సరాలుగా బిజెపి చేస్తున్న దుర్మార్గాలను పల్లెత్తు మాట్లాడకుండా వ్యవసాయ నల్ల చట్టాల అమలు చేసిన, ఎన్ఆర్‌సి చట్టం ప్రవేశపెట్టిన రాష్ట్రానికి ఏ విధమైన మేలు చేయకపోయినా బిజెపిని ఏమీ అనడని బిజెపికి అద్దె మైకు లాగా జగన్మోహన్ రెడ్డి తయారయ్యాడని శ్రీపతి అన్నారు. జగన్ కి ఏం చేయాలో అర్థం కాక బిజెపికి ఎలా దగ్గర అవ్వాలో తోచక 11 సంవత్సరాలు బెయిల్ మీద ఉండి కనీసం ఒక్కసారి కూడా కోర్టుకు వెళ్లకుండా వేసులుబాటు కల్పించిన బిజెపిని పొగుడుకోమను తమకి ఏ మాత్రం నష్టం లేదని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని చూసి జగన్ భయపడుతున్నాడని కాంగ్రెస్ పార్టీని కానీ కాంగ్రెస్ నాయకులను గాని అలుసుగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాజశేఖర్ రెడ్డి వారసుడుగా చెప్పుకొని కాయల అమ్ముకోవడం జగన్‌కి అలవాటని రాజశేఖర్ రెడ్డికి నిజమైన వారసురాలు షర్మిలమ్మ అని రాహుల్ గాంధీని ప్రధాన చేయడమే రాజశేఖర్ రెడ్డి ఆఖరి కోరికని మరి అది నెరవేర్చడంలో షర్మిలమ్మ అకుంఠిత దీక్షతో పనిచేస్తుందని రాహుల్ గాంధీని ప్రధానిని ఖాళీయకుండా జీవితాంతం మోడీ ఏ ప్రధానిగా ఉండాలని జగన్ భావిస్తున్నాడని ఈ రకంగా రాజశేఖర్ రెడ్డికి ఎలా వారసుడవుతాడని శ్రీపతి తెలియజేశారు.

## వివాహ వేడుకలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు




పొదిలి, మేజర్‌న్యూస్ : శ్రీ వాసవి కళ్యాణ్ సదన్ నందు బుధవారం జరిగిన గునుపూడి మధుసూదన్ రావు వెంకట పద్మావతి దంపతుల కుమార్తె త్రినయని, వెంకట సాయి శ్రీ చంద్ వివాహానికి మాజీ మంత్రి శిద్దా రాఘవరావు హాజరైయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో రాష్ట్ర కార్యదర్శి గునిపూడి భాస్కర్ మాధవి దంపతులు, పొదిలి శివాలయం చైర్మన్ ఒగ్గ వెంకటరామయ్య, అమ్మవారి శాల అధ్యక్షులు గుడిపూడి చిన్న సుబ్బారావు, స్వామి, రాజా, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రకేసరి క్యాంపస్‌లో విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బుధవారం ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా వివిధ అంశాలలో పోటీలను నిర్వహించారు. ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు తదితరుల ఆదేశానుసారం ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణి, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ ఏ. భారతీ దేవిల సంయుక్త ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత జరిగిన స్వాతంత్రోద్యమచరిత్ర, జాతీయఉద్యమం తదితర అంశాలపై జరిగిన ముగ్గుల పోటీలను ఏ.కే.యూ. కళాశాల పిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలామణి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం పాటల పోటీలు,వక్తృత్వ పోటీలను నిర్వహించగా న్యాయ నిర్ణేతలుగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలా మణి, ఏ.సి.ఈ. డాక్టర్ భారతీ దేవి, ఎడ్యుకేషన్ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ అమృతవల్లి దేవి, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్‌కుమార్ తదితరులు వ్యవహరించగా, ఈ పోటీలలో ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఆక్వా కల్చర్,ఎం.బి.ఏ, కంప్యూటర్‌సైన్స్ విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటితో పంటల బీమా ముగింపు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సింగన్నపాలెం, వేంపాడుల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. మండల మండల వ్యవసాయ అధికారి ఏ.తిరుమలరావు మాట్లాడుతూ రైతులందరూ పంట బీమా కొరకు నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు. ప్రతి రైతు పొలం పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంటు నెంబర్‌తో పాటు పంట సాగు ధ్రువీకరణ పత్రం దగ్గర్లోని మీసేవా కేంద్రం లేదా సిఎస్‌సి సెంటర్లో నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. పంటల భీమా నమోదు కోసం అన్ని పంటలకు ఆగస్టు 14, వరికి ఆగస్టు 31 అని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె.వీరాంజనేయులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రభాకర్, రైతులు పాల్గొన్నారు.






## జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌కు అభినందనలు తెలిపిన సయ్యద్ సాదిక్

మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్. ఒంగోలు నగరం నందు జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ని ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ వారి కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు వారితో పాటు జనసేన నాయకులు పేరూరి రమేష్, షేక్ కాశింవలి (సోను), బి కొండల్ ప్రజాపతి, డి కాశిం, దుమ్మని చందు, షేక్ మస్తాన్, యమ్మని శివకృష్ణ పాల్గొన్నారు.

## రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు

### కలెక్టరేట్‌లో 1077 నంబరుతో కంట్రోల్ రూమ్

### వర్షాలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలి: కలెక్టర్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఎలాంటి ప్రాణ నష్టము జరగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఈ దిశగా తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బుధవారం తహసీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. లోతట్టు ప్రాంతాలు, కూలిపోయే అవకాశం ఉన్న పాత ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. చిన్నారులు, మహిళలు, గర్భిణులు, వృద్ధులపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. స్థానికంగా ఉన్న కాలువలు, వాగులు, వంకలు, ఇతర నీటి వనరులు ఉధృతంగా ప్రవహిస్తున్న చోట అటువైపుగా వెళ్లకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వీఆర్‌వి, వీఆర్వోలను ఆయా ప్రాంతాలలో కాపలాగా ఉంచాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఎదురైనా, సహాయం అవసరమైనా ప్రజలు వెంటనే జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చేలా కలెక్టరేట్లో 1077టోల్ ఫ్రీ నంబరుతో ఈనెల 16 వరకు 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు.

## బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ




దర్శి, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ కేంద్ర ఆదేశానుసారం దరిశి రూరల్ మండలాధ్యక్షుడు కాకర్ల నాగ సాయి పట్టణ అధ్యక్షుడు అమరేశ్వరరావు యువమోర్చా నాయకుడు కె.రామాంజనేయులు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. గంగవరం రోడ్డు నుంచి అద్దంకి రోడ్డు లోని ఎన్ఎస్‌పి కాలనీ వరకు భారతీయ జనతా పార్టీ నాయకులు ఎస్.వి.ఆర్ కళాశాల విద్యార్థులతో జాతీయ జెండాలు చేత బూని వందేమాతరం భారత్ మాతాకీ జై అని నినాదాలతో ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి దర్శి నియోజకవర్గ అధ్యక్షులు మాడపాక శ్రీనివాసులు, అచ్యుత గురువర్ధన్‌రావు, బచ్చు అనిల్, కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముండ్లమూరు, తాళ్లూరు మార్కాపురం జిల్లాలో కలపడం సరికాదు




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: నూతన జిల్లా ఏర్పాట్లులో ప్రజల అభీష్టం మేరకు ప్రకాశం జిల్లాలో ఉంచాలని ఒంగోలుకు వదిలి 100 కిలోమీటర్లకు పైగా దూరం ఉన్న మార్కాపురంలో కలపడం సరికాదని సిపిఐ నాయకులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రకాశం జిల్లా 17వ మహాసభలు కనిగిరిలో జరుగుతున్న సందర్భంగా ముండ్లమూరు మండలం నుంచి హాజరైన ప్రతినిధులు కెల్లంపల్లి, జమ్ములమడక, శంకరాపురం, కంభంపాడు గ్రామాల్లో పట్టాలిచ్చిన భూములకు పాస్ పుస్తకాలు ఇవ్వాలని డికె భూముల ఆన్లైన్ చనిపోయిన వారి పేర్లతో ఉన్న ఆన్‌లైన్ తొలగించి వారసులకు ఆన్‌లైన్ చేయటం 2023 నుంచి ఆగిపోయిందని ప్రభుత్వం వెంటనే పేర్ల మార్పులకు చేర్పులకు అవకాశం కల్పించాలని తీర్మానం చేశారన్నారు. ముండ్లమూరు తాళ్లూరు మండలాలను అందుబాటులో ఉన్న ఒంగోలును వదిలి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న మార్కాపురంలో కలపటం సమంజసం కాదని అధ్యక్ష, కార్యదర్శులు పొట్లూరు రామాంజనేయులు, పి.జయమ్మలు అన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో రవి, శ్రీను, హనుమయ్య, వెంకటేశ్వర్లు, నారాయణ, రామస్వామి, వెల్లంపల్లి ఆంజనేయులు, ఇర్మియ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు



సిఎస్ పురం,మేజర్ న్యూస్,,మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన బేరితిరుపతిరెడ్డి కుమారుడు వివాహం సందర్భంగా జరిగిన వివాహ వేడుకల్లో కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జి దద్దాలనారాయణ, వైఎస్సీపీ జిల్లాప్రధానకార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో దద్దాల నారాయణ, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, ముత్యాల నారాయణరెడ్డి, పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి,వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి,మితికెల గురవయ్య, యం.నారాయణరెడ్డి, జయరెడ్డి, మునగలనారాయణరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, మన్నేపల్లి వెంకటరవి, వెంకటయ్య, పులిశేఖర్ (బ్రదర్స్),గౌస్ బాషా, పలువురు అభిమానులు స్థానికులు పాల్గొన్నారు.